
ప్రజాశక్తి

గురువారం 8 ఆగస్టు 2024 12 పేజీలు



తిరుపతి



చిత్తూరు



కుటుంబ సభ్యులతో శ్రీవారిని దర్శించుకున్న శ్రీధర్

టిటిడి సివిఎస్‌ఒగా శ్రీధర్ బాధ్యతలు స్వీకరణ

వార్త... మెయిన్‌లో..

వెంకటగిరిలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు

ర్యాలీలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఎ కురుగొండ్ల

ప్రజాశక్తి - వెంకటగిరి, యంత్రాంగం

చేనేత రంగాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ ఉద్ఘాటించారు. వెంకటగిరిలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని బుధవారం వెంకటగిరి పట్టణంలోని కూడలిలో ప్రగడ కోటయ్య భారతీయ చేనేత శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పద్మసాలీల కల్యాణ మండపంలో నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైతం చేనేత రంగం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. వర్షాకాలంలో మగ్గం గుంటలో నీరు చేరడం వల్ల చేనేతలు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. చేనేతలు ఉన్న కాలనీల్లో రోడ్లు, సైడు కాల్వల నిర్మాణానికి అధికారులతో చర్చిస్తామన్నారు. చేనేతలకు అందించే రాయితీపై బ్యాంకర్లతో మాట్లాడి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారుర. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఏకైక భారతీయ చేనేత శిక్షణ కేంద్రం ఉందన్నారు. కాలానుగుణంగా చేనేతల్లో ఆధునికతను చేరువ చేసి, అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. హ్యాండ్‌లూం టెక్నాలజీలో అడ్మిషన్లు పెంచేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్టీ రామారావు హయాంలో వారంలో ఒకరోజు చేనేత దుస్తులు ధరించి వారికి అండగా నిలిచారని గుర్తు చేశారు. భారతీయ చేనేత శిక్షణా కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం వల్ల మరిన్ని నిధులు వస్తాయని తద్వారా అభివద్ధి చెందుతుందని వివరించారు. ఈ క్రమంలో పలువురు చేనేతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖ అధికారి పిచ్చేశ్వర్ రావు, మునిసిపల్ చైర్మన్ భాను ప్రియ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంగోడి నాగేశ్వరరావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు శ్రీరామదాసు గంగాధరం, చేనేత నాయకులు లక్ష్మీపతి, సత్యనారాయణ, పులుకొలు రాజేశ్వరరావు, నక్క వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.

భారతీయ చేనేత పరిశ్రమ ఎంతో గొప్పది : విసి ఆచార్య వి.ఉమ

ప్రజాశక్తి - క్యాంపస్

భారతీయ చేనేత కళల వస్త్ర పరిశ్రమ ఎంతో గొప్పదని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.ఉమ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని నేషనల్ సర్వీసెస్ స్కీమ్ యూనిట్ 1 ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాచీన భారతదేశంలో చేనేత వస్త్ర పరిశ్రమ ఎంతో కీలకంగా వ్యవహరించిందని, దేశ, విదేశాలలోనూ చేనేత పట్టు పరిశ్రమకి ఎంతో ఖ్యాతి, ప్రఖ్యాతి గాంచిందని కొనియాడారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని మాట్లాడుతూ దేశంలోని సంప్రదాయ చేనేత చేతివత్తులను

2లో



వెంకటగిరిలో నేతలన్నలకు సత్కారం



మహిళా వర్సిటీలో ర్యాలీ

తరువాయి భాగం

వెంకటగిరిలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు

సంరక్షించుకోవాలన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, విద్యార్థినీలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైన్సెస్ డీన్ ఆచార్య సుజాతమ్మ, సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య సి.వాణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య విద్యావతి పాల్గొన్నారు.

గూడూరు టౌన్‌లో...అంతరించిపోతున్న చేనేత కళను ఆదుకునేందుకు ఎన్డీఏ కూటమి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్ర శేఖర్ రావు తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో చెన్నూరులోని చేనేత కార్మికుల కష్టాలను తెలుసుకొని వారిని శాలువాలతో సత్కరించి చేనేత కళాకారులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చేనేత వస్త్రాల పై జీఎస్టీ తీసివేయాలని, వర్షాకాలంలో మగ్గం గుంతల్లోకి నీరు చేరి పనులు ఆగిపోతే 24 వేలు ఇచ్చే పథకాన్ని, అలాగే ఐసీఐసీఐ లాంబోర్డ్ హెల్త్ కార్డు పథకాలను కొనసాగించడంతో పాటు 200 యూనిట్లు లోపు ఉచిత కరెంట్ ను ప్రభుత్వం అందించాలని చేనేత కార్మికులు తమ సమస్యల్ని తెలియచేశారు.

రేపు ఆదివాసి దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేద్దామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ బిజేపి గిరిజన మోర్చా ప్రెసిడెంట్ గుండాల నాయక్ పిలుపునిచ్చారు. ఈ నెల 9న తిరుపతి నగర పరిధిలోని గిరిజన భవన్లో ఉదయం 10 గంటలకు ఎన్డీఏ కూటమి నాయకులు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అర్హులుగా ఉన్న గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందవలసిన పథకాల సాధన, గిరిజన సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల దష్టికి తీసుకెళ్ళి పరిష్కరించనున్నామన్నారు.

కొత్త రైళ్లను ప్రవేశపెట్టారా : ఎంపి గురుమూర్తి

తిరుపతి టౌన్ : తిరుపతి నుండి వారణాసి, ఉజ్జయిని, అయోధ్య, షిర్డీలకు ప్రభుత్వం నేరుగా రైళ్లను ప్రవేశపెట్టబోతుందా, అలా అయితే వాటి వివరాలు, కాకపోతే దానికి గల కారణాలు తెలపాలని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి పార్లమెంటులో ప్రశ్నించారు. అందుకు సమాధానంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ ప్రస్తుతం వివిధ ప్రాంతాల నుంచి తిరుపతి నగరానికి 130 సాధారణ రైలు సర్వీసులతో పాటుగా 12 ప్రత్యేక రైళ్లు ఢిల్లీ, కోల్‌కతా, సికిందరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాలు, వివిధ ప్రాంతాలకు కనెక్టివిటీని అందిస్తున్నాయని తెలియజేసారు. తిరుపతి నుండి సాయినగర్ షిర్డీకి షిర్డీ ఎక్స్‌ప్రెస్ ఇప్పటికే ఉందని, ఉజ్జయిని వెళ్లేందుకు హిసార్–తిరుపతి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ద్వారా అనుసంధానించబడి ఉందని తెలియజేసారు.

అన్నాక్యాంటీన్లు పరిశీలన

తిరుపతి టౌన్ : నగరం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలు తమవంతు సహకరించాలని కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. బుధవారం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అధికారిక ఫ్లెక్సీలను, హోర్డింగ్‌లను పరిశీలించారు. అన్నాక్యాంటీన్లను పరిశీలించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి ఉన్నారు.

ఎకో ఫ్రెండ్లీ బ్యాగుల్లో లడ్డూ ప్రసాదం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

డిఫెన్స్ పరిశోధన బందం ఆమోదించిన ఎకో ఫ్రెండ్లీ బ్యాగుల్లో లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేయనుంది. డీఆర్‌డీఓలో పనిచేసే సైంటిస్ట్ డాక్టర్ కె.వీరబ్రహ్మం బందం పెట్రోలియం ఉత్పత్తులు, కొన్ని మొక్కల నుంచి వెలువడే నూనెతో బయోడిగ్రేడబుల్ పాలిమర్ బ్యాగ్స్‌ను తయారు చేశారు. ఇకనుంచి ఈ బ్యాగ్స్‌లో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించిన ఈ బయోడిగ్రేడబుల్ బ్యాగ్స్‌ను దాదాపుగా 40 పరిశ్రమలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సంచులు బాగుండటంతో దీన్ని ప్రసాదం పంపిణీ కోసం వినియోగించుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. ఈ బయోడీగ్రేడబుల్ సంచులు మూడు నెలల తర్వాత వాటికంతకు అవే డిగ్రేడ్ అవుతాయి.

కొన్ని నెలల క్రితం డీఆర్‌డీఓ ఛైర్మెన్ సతీష్ రెడ్డి అప్పటి టీటీడీ ఈఓ డాక్టర్ జవహర్ రెడ్డి, అదనపు ఈఓ ఏవీ ధర్మారెడ్డితో కలిసి తిరుమలలో కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ త్వరలో ఇతర పర్యాటక ప్రాంతాల్లో అమలు చేస్తామని, తీర ప్రాంతాల్లో కూడా వినియోగిస్తామని చెప్పారు. ప్రమోట్ చేసి అవగాహన కల్పిస్తామని శాస్త్రవేత్త వీరబ్రహ్మం చెప్పారు. పర్యావరణానికి ఈ బయోడిగ్రేడబుల్ బ్యాగ్స్ ఎలాంటి హాని తలపెట్టవని వీరి పరిశోధనలో తేలింది. మూడు నెలల్లోనే ఈ బ్యాగులు వాటంతకవే కుళ్లిపోతాయని, ఎలాంటి హానికరమైన అవశేషాలు ఉండవని నిర్ధారించారు. బయోడిగ్రేడబుల్ బ్యాగులను మెడికల్ వేస్ట్ బ్యాగ్‌లుగా, అప్రాన్‌లుగా, చెత్తను వేసే బ్యాగులుగా, నర్సరీ బ్యాగులుగా, ష్రింక్ ఫిల్మ్‌లు, ప్యాకింగ్ ఫిల్మ్‌ల కోసం వినియోగించొచ్చని వీరబ్రహ్మం తెలిపారు. ప్రస్తుతం ఈ టెక్నాలజీకి సంబంధించి పేటెంట్ హక్కుల పొందేందుకు పలు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ బ్యాగ్స్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణ హితమైన బ్యాగులను తీసుకొచ్చేందుకు హైదరాబాద్‌లోని డీఆర్‌డీఓలో అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీలో విస్తతమైన పరిశోధనలు నిర్వహించింది.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి టౌన్ : తిరుపతి శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ముఖాముఖి చర్చా సమావేశం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఎదుర్కొంటున్న బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జి. ఓ.117ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్లకు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. రిటైర్ అయిన స్పెషల్ టీచర్లకు నోషల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు.

ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా అధ్యక్ష, ప్రధాన,ఆర్థిక కార్యదర్శి లు రమేష్ బాబు, జగన్నాథం, కఠారి మోహన్, రాష్ట్ర మహిళా కన్వీనర్ రేణుకా దేవి పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి -తిరుపతిటౌన్




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో బుధవారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిసారు. స్మార్ట్‌సిటీ కార్పొరేషన్‌కు రాష్ట్ర వాటా నిధుల విడుదల, నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ రోడ్ల కారణంగా భూమి కోల్పోయి పరిహారం అందని వారికి టిడిఆర్ బాండ్ల మంజూరు, శెట్టిపల్లి భూసమస్య, టిటిడి అభివృద్ధి పనులు, నీటి సరఫరా, అన్నా క్యాంటీన్ల పెంపు తదితర అంశాలను సిఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ఐదేళ్లలో ఎన్డీఏ కూటమి నేతలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. సిఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన పిసి రాయల్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి మురళీధర్ మొహోల్ ను సివిల్ ఏవియేసన్ సభ్యులు, కేంద్ర గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ పి సి రాయల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని మంత్రి ఛాంబర్లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. రాష్ట్రంలోని పలు విమానాశ్రయాల్లో అంతర్జాతీయ సర్వీసులకు అనుమతులు ఇవ్వాలని కోరారు.



వర్షాకాలం...కరెంట్ కోతలు..!

నాయుడుపేట అధికారులకే చెల్లు
రోజుకు కనీసం 50సార్లు 'కోత'

ప్రజాశక్తి - నాయుడుపేట

ఎండాకాలం ఎక్కువ కరెంట్ వాడతారు కాబట్టి 'కోత'లు విధించడం మామూలే.. జనం కూడా ఆ విధంగా అలవాటు పడిపోయారు. అయితే వర్షాకాలంలోనూ కోతలు విధించి 'అంధకారం' నింపడం నాయుడుపేట విద్యుత్ అధికారులకే చెల్లింది. సామాన్యుడిపై వేలల్లో బిల్లులు బాదుతూ, రోజులో కనీసం పది గంటలైనా కరెంట్ ఇవ్వకుండా చేస్తున్నారన్న ఆవేదన వినియోగదారుల్లో ఉంది.

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీలో విద్యుత్ శాఖ అధికారుల విధానాల్లో విచిత్ర పోకడలు కనిపిస్తున్నాయి. గంటలో పది సార్లు కరెంటు తీస్తూ ప్రజలతో ఆటాడుకుంటున్నారు. రోజులో అన్నిసార్లు కరెంటు ఎందుకు తీస్తున్నారు అనేదానిపై సరైన వివరణ ఇవ్వలేకపోతున్నారు ఇలా కరెంటు ఎందుకు తీస్తున్నారని ప్రశ్నిస్తే సంబంధం లేని సమాధానాలు చెబుతూ విషయాన్ని దాటేసే ప్రయత్నం చేస్తున్నారు. రోజులో కనీసం 50 సార్లకు తగ్గకుండా కరెంటు తీస్తూ వరల్డ్ రికార్డ్ సష్టిస్తున్నారు అనడంలో ఎటువంటి అతియోశక్తి లేదు. బహుశా కోతల్లో నాయుడుపేట విద్యుత్ అధికారులదే 'పైచేయి' అన్నమాట. వాళ్లు చెప్పే సమాధానాలు వింటే మరింత నవ్వు వస్తుంది. ఎండాకాలం కరెంట్ ఎందుకు తీస్తున్నారని అడిగితే 'లోడ్ ఎక్కువైంది... ట్రాన్స్‌ఫారాలు కాలిపోతాయి' అని సమాధానం ఇస్తున్నారు. మరి వర్షాకాలంలో ఎందుకు తీస్తున్నారు అని అడిగితే 'గాలుల ప్రభావం' అని చెబుతున్నారు. అయితే నాయుడుపేట చుట్టుపక్కల ఎక్కడా చెప్పుకోదగిన వర్షాలు గాని, గాలులు గానీ లేవు. అయినా రోజుకు 50 సార్లు ఎందుకు కోతలు విధిస్తున్నారన్నది ఆ శాఖకే తెలియాలి మరి. లోడ్ ఎక్కువైతే లోడ్‌కు తగినట్లుగా ట్రాన్స్‌ఫారాలు అమర్చుకోవాలి తప్ప, కోతలు విధించి, బిల్లులు బాదడంలో అర్థం లేదని వినియోగదారులు మండిపడుతున్నారు.

అన్నా క్యాంటీన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక సబ్ రిజిస్ట్రారు కార్యాలయం సమీపంలో అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులను మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి బుధవారం పరిశీలించారు. గుత్తేదారులతో మాట్లాడుతూ వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. పుత్తూరు పట్టణం లో పారిశుధ్య పనులను స్థానిక కార్వేటినగరం రోడ్లలో చెత్తను తొలగించారు. శ్రీ కామాక్షి సదాశివ ఆలయం ఎదురుగా నిరుపయోగంగా వున్న ఎయిర్ వాల్ పిట్ వల్ల పాదచారులకు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని ఎయిర్ వాల్వ్ పిట్ ని తొలగించి పూడ్చి రోడ్డును చదును చేశారు. అదే స్థానంలో వున్న చేతి పంపు బోరు బావి నీరు కలుషితం కావటం వల్ల చేతిపంపును తొలగించి రోడ్డును చదును చేయించారు. ఈ కార్యక్రమంలో డిఈ, ఏ ఈ లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నా క్యాంటీన్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్

సుభద్రమ్మ మృతికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం కేబిఆర్‌పురం గ్రామ మాజీ సర్పంచ్, పరమేశ్వర మంగళం హాస్పిటల్ మాజీ కమిటీ అధ్యక్షులు ఎస్ మోహన్ రాజు తల్లి సుభద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ బుధవారం కేబీఆర్ పురం గ్రామానికి వెళ్లి సుభద్రమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం: సిడిపివో

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని సిడిపివో శోభారాణి పేర్కొన్నారు. పిచ్చాటూరు మండలంలోని శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ పరిధిలో కెవిబిపురం, నారాయణ వనం, నాగలాపురం, పిచ్చాటూరులకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రాజెక్టు అధికారులు తల్లిపాల వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శోభారాణి మాట్లాడుతూ తల్లిపాల , ముర్రుపాలు ఆవశ్యకత గురించి తెలిపారు. పుట్టిన బిడ్డకు అర్ధగంటలోపు ముర్రుపాలను తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరువైజర్లు మారియమ్మ, బేబీ కల్పన ,లత సుమతి, శ్రీదేవి, గ్లోరీ, ఆముదా, భారతి, పాల్గొన్నారు. ఆరోగ్య శాఖకు చెందిన హెల్త్ సూపరు వైజరు శాంతి, సిహెచ్ఓ శివయ్య పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ షరీనా, డాక్టర్ మైథిలి లు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలో మైథిలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెన్స్ అధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నుండి గడియారం స్థంభం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా, మైథిలి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మైథిలి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమన్నారు. పుట్టిన బిడ్డకు గంట లోపు తల్లిపాలు పడితే ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు గౌరీ, సిస్టర్లు పాల్గొన్నారు.

రామచంద్రాపురం: పురిటి బిడ్డలకు ముర్రి పాలు తాగిస్తే బిడ్డల ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపరువైజర్ రేవతి అన్నారు. బుధవారం మండలం లోని కుప్పం బాదూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డలకు తల్లిపాలే ముదు..బుడ్డి పాలు వద్దు అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించా లన్నారు. ముర్రుపాలతో పురిటి బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుం దన్నారు. అనంతరం పురవీధులలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గిరిజ, రాజేశ్వరి, మాలతి, కుప్పమ్మ, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 12 వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు : శ్రీకాళహస్తి

O.E.P. 05 / 2024, O.S.No. 04 / 2015

P. జమున ....DHr/వాది

Vs

K. దేవేంద్రాచారి (మరియు) ఒకరు ...JDrs/ప్రతివాది

<u>JDrs / ప్రతివాదులకు నోటీసులు</u>

To, 1. K. Devendrachari S/o K. Munivellu achari
2. K. Dhamalakshmi W/o K. Devendrachari
Both are residing at D.No.7-149, Govardhanapuram (V), Varadaiahpalem (mandal), Chittoor Dist.

పై దావాలో మీ యొక్క హాజరకు గాను, 13-08-2024 వ తేదిన వాయిదా వున్నది. ఆ దినం ఉ॥ 10.30 గం॥లకు మీరు గాని, మీ తరపు వకీలు గాని, పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
RAYAPANENI GAJENDRA, B.com., B.L.,
P. SUJATHA,
D.V.L. Dillibabu,
Advocates Tirupati.

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.459 OF 2017


Between
G.Mangamma ... Plaintiff
And
S.Narasimhulu ...Defendants


NOTICE TO DEFENDANTS NO. 6 AND 7

To
D6: S.Siva, S/o Late S.Narasimhulu, Residing at Nagamvandlapalli Village,Govindareddypalli Post, Irala Mandal, Chittoor District.,
D7: M.Sujatha, W/o Hari, D/o Late S.Narasimhulu, Residing at Thumbapalyam Village & Post, Bangarupalyam Mandal,Chittoor dt., Madam,

It is hereby brought to your notice that the above named plaintiff filed a above suit in **O.S.No.459 of 2017** against the defendants and the same is posted for your appearance on **16-08-2024**, so that you are hereby ordered to appear before the Court on **16-08-2024 at about 10.30 A.M.** either in person or through pleader and answer the said suit, failing which the matter will be called and decide exparte. (B.O)

Sd/-**C.K.RAGHU**
Advocate for Plaintiff





IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IIIrd Addl DISTRICT JUDGE AT VIZIANAGARM
I.A 589/2024 in MVOP 67/2021

Between:
Seerapu Suramma .....Petitioner
And :
Gudisi Sudhakar and others ...Respondents

<u>4th Respondent: Proposed Party</u>
Kalidindi Renuka, W/o Sambhamurthy Raju, Hindu, age 45 years, Owner of the Vehicle bearing No. AP 03 TE 3369 R/o 4-107/A, Srinagar Colony, GREAMSPET, Chitthor, AP.

<u>NOTICE</u>

Please take notice that the above M.V.O.P filed by the Petitioners for grant of compensation on account of injuries in a Motor Vehicle Accident and the above MVOP stands posted to 30.08.2024 for your appearance before the above Honourable Court either personally or through an Advocate duly authorized by you, if you fails appeared before the above Court on **<u>30.08.2024 at 10:30 A.M.</u>** the above matter will be decided exparte as per the material available on record.

PADALA JANARDHANARAO
Advocate for the Petitioners,
Vizianagaram CELL: 9440585517

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IIIrd Addl DISTRICT JUDGE AT VIZIANAGARM
I.A 591/2024 in MVOP 68/2021

Between:
Byreddy Durgayya Reddy .... Petitioner
And
Gudisi Sudhakar and others ..Respondents

<u>4th Respondent: Proposed Party</u>
Kalidindi Renuka, W/o Sambhamurthy Raju,Hindu, age 45 years, Owner of the Vehicle bearing No. AP 03 TE 3369 R/o 4-107/A, Srinagar Colony, GREAMSPET, Chitthor, AP.

<u>NOTICE</u>

Please take notice that the above M.V.O.P filed by the Petitioners for grant of compensation on account of injuries in a Motor Vehicle Accident and the above MVOP stands posted to 30.08.2024 for your appearance before the above Honourable Court either personally or through an Advocate duly authorized by you, if you fails. appeared before the above Court on **<u>30.08.2024 at 10:30 A.M.</u>** the above matter will be decided exparte as per the material available on record.

PADALA JANARDHANARAO
Advocate for the Petitioners,
Vizianagaram CELL: 9440585517

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IIIrd Addl DISTRICT JUDGE AT VIZIANAGARM
I.A 593/2024 in MVOP 69/2021

Between:
G. Suri Appayyamma ......Petitioner
And
Gudisi Sudhakar and others ....Respondents

<u>4th Respondent: Proposed Party</u>
Kalidindi Renuka, W/o Sambhamurthy Raju,Hindu, age 45 years, Owner of the Vehicle bearing No. AP 03 TE 3369 R/o 4-107/A, Srinagar Colony, GREAMSPET, Chitthor, AP.

<u>NOTICE</u>

Please take notice that the above M.V.O.P filed by the Petitioners for grant of compensation on account of injuries in a Motor Vehicle Accident and the above MVOP stands posted to 30.08.2024 for your appearance before the above Honourable Court either personally or through an Advocate duly authorized by you, if you fails appeared before the above Court on **<u>30.08.2024 at 10:30 A.M.</u>** the above matter will be decided exparte as per the material available on record.

PADALA JANARDHANARAO
Advocate for the Petitioners,
Vizianagaram CELL: 9440585517

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IIIrd Addl DISTRICT JUDGE AT VIZIANAGARM
I.A 595/2024 in MVOP 70/2021

Between:
Nagiredla Nandini (Being minor rptd by her father Nagiredla Srinu) .....Petitioner
And
Gudisi Sudhakar and others...Respondents

<u>4th Respondent: Proposed Party</u>
Kalidindi Renuka, W/o Sambhamurthy Raju, Hindu, age 45 years, Owner of the Vehicle bearing No. AP 03 TE 3369 R/o 4-107/A, Srinagar Colony, GREAMSPET, Chitthor. AP

<u>NOTICE</u>

Please take notice that the above M.V.O.P filed by the Petitioners for grant of compensation on account of injuries in a Motor Vehicle Accident and the above MVOP stands posted to 30.08.2024 for your appearance before the above Honourable Court either personally or through an Advocate duly authorized by you, if you fails appeared before the above Court on **<u>30.08.2024 at 10:30 A.M.</u>** the above matter will be decided exparte as per the material available on record.

PADALA JANARDHANARAO
Advocate for the Petitioners,
Vizianagaram CELL: 9440585517

ఆటోలపై దాడులు ఆపాలి : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆటోలపై పోలీసులు, రవాణా అధికారుల దాడులు ఆపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, కార్యదర్శి పి.మునిరాజా అన్నారు. తిరుపతి సిఐటియు కార్యాలయంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా సమావేశం బుధవారం జరిగింది. నాయకులు బివి రమణయ్య అధ్యక్షత వహించారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జీవో నంబర్ 21 రద్దు చేయాలని, పోలీసులు, రవాణా అధికారుల వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని, వాహనమిత్ర లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు నేరుగా అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి తంజావూపరు మురళి మాట్లాడుతూ కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బాధితులకు విరాళాలిచ్చి సహాయ పడాలని కోరారు.

వైద్యవిద్యలో మార్పులపై నేడు రాష్ట్రస్థాయి సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)



వైద్య విద్యలో చోటుచేసుకుంటున్న మార్పులపై రాష్ట్రస్థాయి సదస్సును మూడు రోజుల పాటు ఎస్వీ మెడికల్ కళాశాల ప్రాంగణంలోని భువన విజయం ఆడిటోరియంలో నిర్వహించనున్నామని నిర్వాహక కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కిరీటి తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా వైద్య విద్యలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, ఇందుకు అనుగుణంగా వైద్య విద్య భోధనలో అవలంభించాల్సిన పద్ధతులను ఈ సదస్సులో వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా డాక్టర్లు పీయూష్ గుప్తా, జిమ్మీర్, అనిల్, దేవేంద్ర మిశ్రా హాజరౌతారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రతిభ స్రవంతి, ఎస్వీ మెడికల్ కళాశాల పిఆర్వో వీరకిరణ్ పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో..

ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి డివిజన్ పరిధిలోని అటవీ శాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా జీతాలు రాక అవస్థలు పడుతున్నామని అటవీ శాఖ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ తిరుపతి సర్కిల్ అధ్యక్షుడు కార్తీక్, ఉపాధ్యక్షుడు సాయికిరణ్, కోశాధికారి మోహన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక కపిలతీర్థం వద్దనున్న తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ రెడ్డి ని కలిసి పెండింగ్ జీతాలు ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో తమ కుటుంబాలను పోషించడం భారంగా మారిందన్నారు. అటవీశాఖ అధికారి సతీష్ రెడ్డిని కలిసి తమ బాధను చెప్పుకోవడంతో స్పందించి ఈనెల 12వ తేదీ లోపు పెండింగ్ జీతాలను జమ చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

ఓబీసీ రిజర్వేషన్ల సారథి బీపీ మండల్: పవన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని వివిధ రంగ సంస్థల్లో, విద్యాసంస్థల్లో 27 శాతం ఓబీసీ రిజర్వేషన్లు అమలు కావడం వెనుక ఉన్న ఘనత ఓబీసీ రిజర్వేషన్ల సారథి బీపీ మండల్ దే నని బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్ స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని బీపీ మండల్ విగ్రహానికి బీసీఎఫ్, టీటీడీ బీసీ ఉద్యోగుల సంయుక్త ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఆయన ఓబీసీ వర్గాలకు చేసిన కషిని స్మరించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా సహాధ్యక్షులు టి.గోపాల్, బీసీ ఉద్యోగులు సునీల్ కుమార్ యాదవ్, పెరుమాళ్ పాల్గొన్నారు.

మోహనదాస్‌కు సత్కారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చెస్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు బిషప్ మోహన్ దాస్ కు బుధవారం తిరుపతిలోని సదరన్ స్పైస్ హొటల్ లో ఘనంగా సత్కారం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ మోహనదాస్ ఫ్రాన్స్ ,జర్మనీ, నెదర్లాండ్, గ్రీస్, స్పెయిన్, ఇటలీ ,స్విట్జర్లాండ్ ,ఆస్ట్రియా డెన్మార్క్, స్వీడన్ , స్విట్జర్లాండ్ వంటి 25 దేశాల్లో పర్యటించి భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా అభినందించినట్లు తెలిపారు.

శెట్టిపల్లి భూసమస్యను అధ్యయనం చేస్తాం

సిపిఎం జిల్లా కార్యదర్శికి కమిషనర్ హామీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శెట్టిపల్లి భూ సమస్యపై అధ్యయనం చేసి, సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని కమిషనర్ నాగ మౌర్య హామీ ఇచ్చారు. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌ను సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు కలిసి వినతిపత్రం ఇచ్చారు. సమస్యను పూర్తిగా అధ్యయనం చేసి రెవెన్యూ అధికారులతో వివరంగా చర్చించిన తర్వాత భూమిని పరిశీలించి అతి త్వరలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న అర్బన్ తాసిల్దార్‌ను పూర్తి వివరాలను వెంటనే తెలియజేయాలని ఆదేశించారు. వందవాసి నాగరాజు మాట్లాడుతూ 250 మంది రైతులు, 3000 మంది ఇండ్ల స్థలాల వారి వద్ద నుండి ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ చేసి 2019లో జీవో ఇచ్చి వారికి 2023న ప్రోసిడింగ్ ఇచ్చిందని తెలిపారు. ఐదు నెలలకు ముందు కార్పొరేషన్ నుండి జంగ్లింగ్ పనులు జరిగాయన్నారు. ఇప్పుడు ప్లానింగ్ అధికారులకు అప్పజెప్పి లేఔట్ ఏర్పరిచి బాధితులకు వారి వారి స్థలాలు అప్పజెప్పాల్సి ఉందనీ తెలిపారు. కార్పొరేషన్‌కు వస్తున్న ప్రతి అధికారికీ సమస్యను వివరిస్తున్నామని, వారు అర్థం చేసుకునే లోపే మారిపోతున్నారన్నారు. గత కమిషనర్ వచ్చి భూమిని పరిశీలించిన ఫోటోలను కమిటీ అధ్యక్షులు ఏ.రాధాకష్ణ చూపించారు. అంతకుముందే ఈ సమస్యపై మేయర్ శిరీషను, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణను కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు ఎన్. శ్రీనివాసులు, గోడ్ల నాదముని, జిల్లేడు మోహన్, మల్లికార్జున్ పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తూ...

కాంట్రాక్టు కార్మికులపై వేధింపులు ఆపాలి : సిఐటియు



వ్యవసాయ కళాశాలలో కాంట్రాక్టు కార్మికుల నిరసన

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ కళాశాల కాంట్రాక్ట్ కార్మికులపై వేధింపులు మానుకోవాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బుధవారం మెయిన్ గేట్ వద్ద నుండి కార్మికులతో ర్యాలీగా వెళ్లి ఏడిఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి ఎస్. జయచంద్ర మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళా కార్మికులపై వేధింపులు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్న కార్మికులకు మధ్య వ్యత్యాసాలు చూపిస్తూ కార్మికులను తొలగించే ప్రయత్నాన్ని యాజమాన్యం చేస్తున్నదని ఆరోపించారు. సీనియార్టీ లేకుండా ఎవరికి పడితే వారికి పని ఇస్తున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే దూషణపర్వం కొనసాగుతోందన్నారు. నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని, ఆకలితో అలమటిస్తున్నామన్నారు. ఒకరోజు వేతనం కేవలం 345 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, దాదాపు 175 మంది కూలీలు (వర్కర్లు) చాలీచాలని జీతాలతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జాతీయ సెలవులు ఉన్నప్పటికీ యాజమాన్యం వాటిని అమలు చేయడం లేదని, యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తున్న వర్కర్స్ అందరికీ గుర్తింపు కార్డును మంజూరు చేస్తామని గతంలో హామీ ఇచ్చారని, వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు చినబాబు, ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి జి. నాగ వెంకటేష్, సిఐటియు జిల్లా నాయకులు మునిరాజ, సిఐటియు నగర నాయకులు బుజ్జి లు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు మానుకోవాలని, సీనియార్టీ ప్రకారం వర్కర్స్‌ను పనుల్లోకి తీసుకోవాలన్నారు. అనంతరం ఏడిఆర్‌కు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల యూనియన్ అధ్యక్షులు పి.వరలక్ష్మి, మునిలక్ష్మి, చంద్రమ్మ, అనురాధ, శుభ, రత్నమ్మ, సుబ్బు, నాగరాజు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

కూటమిలో కుమ్ములాట..?

నామినేటెడ్‌లో టిడిపి నేతలకే పెద్దపీట



ప్రజాశక్తి - కెవిబిపురం

ఆగస్టు వచ్చింది.. శ్రావణమాసంలో నామినేటెడ్ పందేరం ఉంటుందని అధినేత నారా చంద్రబాబునాయుడు 'క్లూ' ఇచ్చారు. దీంతో ఆశావాహుల్లో ఆశలు పెల్లుబుకుతున్నాయి. ఎంఎల్‌ఎ కోనేటి ఆదిమూలం చుట్టూ 'క్యూ' కడుతున్నారు. ఓ వైపు ఎంఎల్‌ఎ కోనేటి ఆదిమూలం టిడిపి తరపున గెలుపొందడంతో 60 శాతం పదవులు టిడిపి నాయకులకే చెందుతాయి. మిగిలిన 40 శాతం జనసేన, బిజెపికి చెందుతాయన్నది అధినేతల మధ్య ఒప్పందం. అయితే కెవిబిపురం మండలంలో కూటమి మధ్య నామినేటెడ్ పదవుల సందర్భంగా సఖ్యత లేదనే చర్చ నడుస్తోంది. జనసేన తరపున దళిత సామాజిక వర్గానికి చెందిన థామస్, బిజెపి తరపున బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన పిఎం శేఖర్‌లు మండల అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. అయితే ప్రభుత్వ కార్యాక్రమాలతో పాటు, మండల సమావేశాలకు సైతం వీరికి ఆహ్వానం అందడం లేదన్నది వారి ఆరోపణ. కేవలం టిడిపి వారికే ప్రాధాన్యత ఇస్తున్నారన్నది వారి వాదన. జనసేన నేత థామస్ బహిరంగంగానే టిడిపి నేతలతను, మండల అధికారులను నిలదీస్తుండటం కనిపిస్తోంది. చిన్నతరహా ఉద్యోగాల్లో సైతం టిడిపి నాయకులే జోక్యం చేసుకుని పెత్తనం చేస్తున్నారని వీరి ఆవేదన. గురువారం జరగాల్సిన పాఠశాల ఛైర్మన్ ఎన్నికలు సైతం టిడిపి కనుసన్నల్లో జరుగుతున్నాయని తెలుస్తోంది. అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులతో టిడిపి నేత ఫోన్లు మాట్లాడుతూ చక్రం తిప్పుతున్నారని సమాచారం. ఎంఎల్‌ఎ జోక్యం చేసుకుని నామినేటెడ్‌లో సముచిత న్యాయం జరిగేలా చూడాలన్నది జనసేన, బిజెపి నేతల వాదన. ఇదే గనుక జరగకపోతే, వైసిపి హయాంలో రగిలిన గ్రూపుల బెడద, కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగే అవకాశం లేకపోలేదు.

పిల్లల ప్రశ్నలకు తక్షణ సమాధానాలు లేవు

అమెజాన్ అలెక్సా అధ్యయనంలో వెల్లడి

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

పిల్లలు సహజంగానే ఆసక్తిని కలిగి ఉంటారని, తల్లిదండ్రులు వారి ఉత్సుకతను తీర్చే ఖచ్చితమైన సమాధానాలను కనుగొనడానికి ఎల్లప్పుడూ ప్రయత్నిస్తారని, దేశంలోని ఆరు నగరాల్లోని 7500 తల్లిదండ్రులను అమెజాన్ అలెక్సాచే నియమించబడిన కాంతర్ సర్వే నిర్వహించారని అమెజాన్ ప్రతినిధి తెలిపారు. 54 శాతంమంది పిల్లలు ప్రశ్నలకు తక్షణ సమాధానాలు లేవని తెలిపారు. 44 శాతం మంది తల్లిదండ్రులు అక్కడికక్కడే సమాధానాలను రూపొందించినట్లు అంగీకరించారు. 80 శాతం కంటే ఎక్కువమంది తల్లిదండ్రులు తమ పిల్లల ప్రశ్నలకు సమాధానాలివ్వడంలో సహాయపడే సమాచారాన్ని కనుగొనడానికి తరచుగా సాంకేతికతను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. పిల్లలు ఆసక్తిగా భావించినప్పుడు, తల్లిదండ్రులు సైన్స్ నుండి చరిత్ర అంతకు మించి అనేక రకాల అంశాలలో ఏవైనా ప్రశ్నలు అడగడం ద్వారా అలెక్సా సహాయం తీసుకోవచ్చు.



బోనమందలో ఏనుగుల గుంపు

భయాందోళనలో గ్రామస్తులు, రైతులు



ప్రజాశక్తి- సోమల: సోమల మండలం పేటూరు పంచాయతీ బోనమంద గ్రామం సమీపంలో ఏనుగుల గుంపు సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో పెద్దఉప్పరపల్లి బోనమంద ప్రధాన రహదారిపై 15 ఏనుగుల గుంపు నడుస్తూ వస్తుండగా గుర్తించారు. మూడు, నాలుగు రోజులుగా ఇదే ప్రాంతంలో తిరుగుతున్నాయని ఏ నిమిషంలో ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

ఓపెన్ స్కూల్‌కు దరఖాస్తులు

రాష్ట్ర సార్వత్రిక విద్య సమన్వయకర్త రవీంద్ర

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఓపెన్ స్కూల్‌కు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర సార్వత్రిక విద్య సమన్వయకర్త రవీంద్ర తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఆర్పీలు పార్ట్ టైం ఉపాధ్యాయులతో సమావేశం ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని ఉద్దేశంతో ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. బడి మానేసిన వారిని గుర్తించి తిరిగి పదవ తరగతి పరీక్షలు రాసేందుకు దరఖాస్తులు చేయించి వారి విద్యావంతులుగా తయారు చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఈ అవకాశాన్ని బడి మానేసిన విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఆగస్టు 27వ తేదీ లోపు మీకు దగ్గరలోని ఓపెన్ స్కూల్ పాఠశాల కోఆర్డినేటర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారిలు నాగేశ్వరరావు, రమేష్, సిఆర్పిలు సుశీల, హేమలత, కష్ణమూర్తి, సతీష్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

రేపు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఏ.మూర్తి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఏ.మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ డైరెక్టర్ టీసీఆర్ అండ్ టియం (ట్రైబల్ కల్చర్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్) విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న డిఆర్డిఏ సమావేశం హాల్ (జ్యోతిరావు పూలే భవనం)లో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన ప్రభుత్వ ఉద్యోగస్తులు గిరిజన సంఘాల నాయకులు, గిరిజన విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వన్ టౌన్ సిఐగా జయరామయ్య



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు ఒకటో పట్టణ సిఐగా బుధవారం జయరామయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వన్‌టౌన్ సిఐగా పనిచేస్తున్న విశ్వనాథరెడ్డి విఆర్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో జయరామయ్య నియమితులయ్యారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన సాధారణ ఇన్స్పెక్టర్‌ల బదిలీలో భాగంగా పలమనేరు రూరల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ 1వ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంత చందోలుని మర్యాదపుర్వకంగా కలిశారు.

పెండింగ్ ఇళ్ల నిర్మాణాలు 100 రోజుల్లో పూర్తికావాలి: కలెక్టర్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం కింద వంద రోజుల ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గృహనిర్మాణశాఖ అధికారులు ఎంపీడీఓలను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం క్రింద జిల్లాకు కేటాయించ బడ్డ ఇండ్ల పురోగతిపై గృహ నిర్మాణశాఖ పిడి, ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకం కింద మంజూరైన గహాల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఈ విషయంలో నిధుల కొరత లేదని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న గృహాలను పూర్తి చేయడంలో భాగంగా వందరోజుల ప్రణాళికను నిర్దేశించుకొని 22,125 వేల ఇండ్లను పూర్తి చేసేందుకు లక్ష్యం నిర్దేశించుకున్న మేరకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో చర్చించి ఇంటి నిర్మాణాలను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయకపోవడానికి గల కారణాలను తెలుసుకోవడానికి ప్రతి లబ్ధిదారుడు ఇంటికి అధికారులు వెళ్లి వారితో మాట్లాడటం ద్వారా సమస్యలు తెలుస్తాయని అందుకు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కొంతమంది లబ్ధిదారులు ఆర్థిక సాయంను మంజూరు చేయమని కోరుతున్నారని గృహనిర్మాణశాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించగా అర్బన్ పరిధిలో మెప్మా ద్వారా, రూరల్‌లో డిఆర్డిఏ ద్వారా ఎస్‌హెచ్‌జి మహిళలకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గాల వారీగా స్టేజ్ కన్వర్షన్‌పై సంబంధిత ఈఈలు, డీఈలు ఎంపీడీఓ లతో సమీక్షిస్తూ రానున్న 15 రోజులలో ప్రతి మండలం వారీగా ఇప్పటివరకు 70 శాతం పూర్తి చేసిన వారు 75శాతం ఉన్నవారు 78శాతానికి 80శాతం ఉన్నవారు 82 శాతానికి తీసుకొని వచ్చేలా కష్టపడి పనిచేయాలన్నారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి జిల్లాలో ఎక్కడ ఇసుక సమస్య లేదని గృహ నిర్మాణ పనులను ప్రారంభించని లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహించి సంబంధిత మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓలు గృహనిర్మాణశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో ఇంటి నిర్మాణాలలో పురోగతి తీసుకురావాలని అన్నారు. సమావేశంలో హౌసింగ్ పిడి పద్మనాభం, ఎంపిడిఓలు, ఇతర గృహనిర్మాణశాఖ ఈఈ, డీఈలు పాల్గొన్నారు.

మామిడి రైతులకు శిక్షణ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని బోమ్మాయిపల్లి గ్రామంలో బుధవారం మామిడి కోతలు అనంతరం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులకు జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాయలు కోసిన వెంటనే కొమ్మలు కత్తిరింపులు చేపట్టాలని తెలిపారు. కొమ్మలు కత్తిరింపుల ఆవశ్యకతను దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏ విధంగా కొమ్మలు కత్తిరింపులు చేయాలి, ఎరువులు వేయాలి, ఎలా దుక్కిదున్నాలనే అంశాలు రైతులకు తెలియజేశారు. రైతులకు మామిడి కొమ్మలు ఎలా కత్తిరించాలనేది ప్రాక్టికల్‌గా మామిడి తోపులో చేసి చూపించారు. డ్రిప్ ఇరిగేషన్ 5 ఏకారాలలోపు వారికి డ్రిప్ మీద 90 శాతం, స్ప్రింక్లర్లకూ 55 శాతం, 5-10 ఏకరాలలోపు రైతులకు డ్రిప్ మీద 70 శాతం,స్ప్రింక్లర్లకూ 45 శాతం రాయితీలో ఇస్తున్నారని, కొత్తగా డ్రిప్ కావాలి అనే రైతులు వారి దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాల సిబ్బంది దగ్గర వారి పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. మండల ఉద్యాన అధికారి వింధ్య, వ్యవసాయ అధికారి వనిత, రైతుసేవా కేంద్రాల అధికారులు, మామిడి రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన శాఖ అధికారులు

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజలకు రక్షణ కల్పించాలి: కలెక్టర్‌కు సిపిఎం లేఖ



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

నగిరి మండలం తెరసి దళితవాడ సమీపంలో ఉన్న నదిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ప్రజలకు రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు బుధవారం జిల్లా కలెక్టర్‌కి లేఖ రాశారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా నదిలో ఇష్టారాజ్యంగా 30, 40 అడుగులు లోతు తవ్వుతూ ఇసుక అక్రమ వ్యాపారం చేస్తున్నారని, ఈ విషయంపై స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా తమ పరిధిలో లేదని కుంటిసాకులు చెబుతున్నారు ఇది సరైనది కాదని తెలిపారు. ప్రజలు అక్రమ రవాణాన్ని అడ్డుకుంటుంటే వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇసుక అక్రమ రవాణాను చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అక్రమంగా ఇసుక రవాణా చేయరాదని ఒక పక్క చెబుతున్న మరోపక్క కిందిస్థాయిలో ఇష్టారాజ్యంగా ఇసుక వ్యాపారం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో అనేకచోట్ల ఇదే పరిస్థితి నెలకొని ఉందని, ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్య తీసుకోకపోతే ప్రత్యక్షంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ



ప్రజాశక్తి- కుప్పం రూరల్: నేటితరం యువత ఎక్కువగా మొబైల్ ఫోన్లకు బానిసలవుతున్నారని, ఫోన్‌లో క్రీడలు మాని, క్రీడా మైదానంలో ఆటలు మొదలుపెట్టాలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. బుధవారం పరమసముద్రం ప్రాంతంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా క్రికెట్ బ్యాట్ చేతబట్టి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. టిడిపి నాయకులు రాజకుమార్, ప్రతాప్ సింహ, బాలాజీ, వాసు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యవేక్షించాలి

డిఎంహెచ్ఓ ప్రభావతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గ్రామాల్లో వైద్యసిబ్బంది నిత్యం పర్యవేక్షించాలని డిఎంహెచ్ఓ ప్రభావతి తెలిపారు. బుధవారం మండలంలోని బంగారుపాళ్యం పంచాయతీ దళితవాడలో మూడు రోజులకు ముందు కురిసిన భారీ వర్షాలకు మురుగునీటి కాలువలు పొంగి తాగునీరు కలుషితం కావడంతో దళితవాడలోని దాదాపు 30 మందికి విరేచనాలు, వాంతులు కావడంపై స్పందించిన వైద్యసిబ్బంది వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి ప్రభావతి మాట్లాడుతూ వాతావరణంలోని మార్పుల వలన వ్యాధులు ప్రభలే ఆస్కారం ఉందని, ఇంటి పరిసరాలను, మురికి కాలువలను శుభ్రం చేయాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, వైద్యసిబ్బంది పర్యవేక్షణ లేక ప్రజలు అనారోగ్యన భారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా గ్రామాల్లో పర్యవేక్షించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వల్లే దళితవాడలో ఈఘటన చోటు చేసుకుందన్నారు. సర్పంచ్ ఉమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి వాణి, వైద్యులు లోహిత్, చంగల్ రాయులు, రమేష్, లోకేష్, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య పాల్గొన్నారు.



పట్టాభిషేక మహోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి- సదుం

రాయల్ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో శ్రీ క్రిష్ణ దేవరాయుల వారి 515వ పట్టాభిషేక మహోత్సవం సదుంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సదుంలోని బలిజ సామాజిక వర్గం నాయుకులు, అభిమానులు శ్రీకష్ణ దేవరాయులు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పురవీధులలో పట్టాభిషేక మహోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆకుల శ్రీనివాసులు, శేషగిరి, కటారి రామయ్య, దండాపాని, కెవి.కుమార్, దాము, శేషు, రమేష్, శ్రీకాంత్, వెంకటరత్నం, సుబ్రహ్మణ్యం, నాగరాజా పాల్గొన్నారు.

కృష్ణయ్య మృతి తీరని లోటు

నివాళి అర్పించిన ఎమ్మెల్యే థామస్



ప్రజాశక్తి - ఎస్‌ఆర్‌పురం: పెనుమూరు మండలం పులికల్లు గ్రామపంచాయతీ గొడుగుమానిపల్లి గ్రామానికి చెందిన ఆల్‌ఇండియా ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ జీడి నెల్లూరు నియోజకవర్గ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి, టిడిపి సీనియర్ నాయకుడు కావేరిపాకం కృష్ణయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పలువురు నాయకులు ఆయన మతదేహానికి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్ణయ్య మతి పార్టీకి తీరని లోటు అని, ఆయన కొడుకు నరేంద్ర, కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.

10 మందికి జరిమానా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బుధవారం చిత్తూరులోని పలు టీ దుకాణాల్లో బహిరంగ ధూమపానం చేస్తున్న 10 మందికి రూ.200ల చొప్పున రూ.2 వేలు జరిమానా విధించినట్లు టూ టౌన్ ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం చట్టరీత్య నేరమని చెప్పారు. అలా చేస్తే జరిమానా తప్పదన్నారు. టీ దుకాణాల్లో సిగరెట్లు విక్రయిస్తే యజమానికి ఫైన్ వేస్తామని హెచ్చరించారు.

ర్యాగింగ్ పై అవగాహన సదస్సు



ప్రజాశక్తి- వెదురుకుప్పం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్‌పై వెదురుకుప్పం పోలీసులు, కళాశాల ఐక్యూ ఏసీ విభాగం, యాంటీ ర్యాగింగ్ విభాగం కలిసి సంయుక్తంగా అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈసదస్సులో కార్వేటినగరం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యబాబు, ఎస్సై వెంకటకష్ణ ర్యాగింగ్ చేస్తే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని, డ్రగ్స్ వాడకడం వలన కలిగే నష్టాలను, పరిణామాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం అమానుషమని దానికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల యాంటీ ర్యాగింగ్ విభాగం సమన్వయకర్త బి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్ నిషేధమని, ర్యాగింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. డాక్టర్ శంకర్ రెడ్డి, ఐక్యూఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్ పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించాలి..

ప్రజాశక్తి- కుప్పంటౌన్: ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించ్చాలంటే పరిశుభ్రత పాటించాలని కుప్పం పురపాలక సంగం కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలోని 2వ వార్డులో మహిళా సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఇంటిలో తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి ఇంటి వద్దకు వచ్చే చెత్త బండికి అందించాలని సూచించారు. మెప్మా సిఓలు శోభ, జగదీష్, వార్డు ఇంచార్జ్ రోహిత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టిడి సూది మందు

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఒకటి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టిడి (ధనుర్వాతం) ఇంజక్షన్లను వేశారు. ధనుర్వాతం విద్యార్థులకు రాకుండా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేవిధంగా సూది మందు వేసినట్టు వైద్యసిబ్బంది తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఆశా కార్యకర్తలు విజయ కుమారి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఏ ప్రభుత్వం వచ్చినా అధికారిదే పెత్తనం

నిబంధనలకు తిలోదకాలు
ఎమ్మెల్సీ పైనే కలెక్టర్‌కు ఫిర్యాదు
42 రోజులు సమ్మె హామీలు అమలు చేయాలి
జనరల్ బాడీ సమావేశంలో
యూనియన్ గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి- కుప్పం టౌన్

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కుప్పం ప్రాజెక్టు పరిధిలో ఐసిడిఎస్ అధికారి చక్రం తిప్పుతూ ప్రభుత్వ నిబంధనలను కాలరాస్తూ, వ్యవహరిస్తున్నప్పటికి ఎవరూ పట్టించుకోని పరిస్థితి ఉందని, పట్టపభద్రుల ఎమ్మెల్సీ పైనే కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుప్పం ఐసిడిఎస్ ప్రాజెక్టులో కనమనపల్లి అంగన్వాడీ సెంటర్‌లో డిపార్ట్మెంట్‌కి సంబంధం లేని ఆమె పనిచేస్తున్న ఎవరూ పట్టించుకోలేదని, ప్రాజెక్టు అధికారికి ఈ విషయం తెలిసినప్పటికి ఎవరూ అలా పనిచేయడం లేదని ఆర్టీఐ చట్టం ప్రకారం అడిగిన సమాచారంకి తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈప్రాజెక్టులో జరుగుతున్న అక్రమాల్లో ఇది మచ్చుకు మాత్రమేనని ఇలాంటి అక్రమాలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. నూతన ప్రభుత్వం అంగన్వాడీల ఖాళీలను భర్తీ చేయడానికి సిద్ధం అయితే ఈ ప్రాజెక్టులో దరఖాస్తు చేసిన వారి వివరాలు జిల్లాకు చేర్చలేదని, కలెక్టర్ షోకాజ్ నోటీసు ఇస్తే ఎమ్మెల్సీ శ్రీకాంత్ స్వయంగా అర్జీదారుల వివరాలు ఇవ్వొద్దు అని చెప్పారని కలెక్టర్‌కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం దారుణమన్నారు. ఇంత జరుగుతున్నా అధికార పార్టీ ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారో అర్థంకాని పరిస్థితిలో ఉన్నామన్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై జిల్లా పిడి దష్టికి తీసికెళ్ళినా ఎలాంటి ప్రయోజనం లేదని, ఇక్కడ పని చేస్తున్న వర్కర్స్ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సిడిపిఓ పై చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ప్రాజెక్టు కార్యాలయం ముందు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

42 రోజుల సమ్మె పోరాట అనుభవాలు పుస్తకావిష్కరణ

గత ప్రభుత్వం చివర్లో అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం 42 రోజుల పాటు జరిగిన చారిత్రాత్మక సమ్మె అనుభవాలను పుస్తకరూపంలో తీసుకురావడం జరిగిందని ఆ పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. అంగన్వాడీలందరూ పుస్తకాన్ని తీసుకొని ఉద్యమ అనుభవాలను పరిగణలో తీసుకొని భవిష్యత్తులో సమస్యలు పరిష్కారం కోసం బలమైన పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, సీనియర్ నాయకురాలు ప్రమీల, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సరళ, అనిత, నాయకులు కస్తూరి, సెక్టార్ నాయకులు పాల్గొన్నారు.



డ్రిప్ ఇరిగేషన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

ప్రజాశక్తి -సదుం: ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సాగునీటి పథకం ద్వారా ఉద్యాన శాఖా ద్వారా రాయితీపై డ్రిప్, స్ప్రింకర్లు పరికరాలు కావలిసిన రైతులు ఆయా గ్రామ సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో బయోమెట్రిక్ పద్ధతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సదుం ఏఓ హరిప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు బిందు సేద్యం, తుంపర్ల సేద్యం మాత్రమే ప్రస్తుతం ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలన్నారు. రైతులకు 5 ఎకరాలు లోపు వున్న చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం తోను, 5 నుండీ 10 ఎకరాలు లోపు 70 శాతం సబ్సిడీతో ప్రభుత్వం నుండీ పరికరాలను పొందవచ్చునని తెలిపారు. కేవలం స్ప్రింకర్లు మాత్రమే కావలసిన వారు చిన్న, సన్న కారు రైతులకు 55 శాతం,5 నుండీ 10 ఎకరాల రైతులకు 45శాతం సబ్సిడీతో పొందవచ్చునని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి రైతులు తమ ఆధార్ కార్డు, 1బి రికార్డుతో రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సోమల: రైతులు తమ పంట పొలాలలో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారి కోసం ప్రస్తుతం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సాగుతోందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు. వన్ బి, రైతు ఆధార్, బ్యాంకు ఎకౌంటు బుక్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, వ్యవసాయ బోరు కరెంట్ బిల్లు, ఫ్యామిలీ సర్టిఫికెట్, భూమి చెక్ బంద్ లు మరియు కుటుంబంలోని ఒకరి పూర్తి వివరాలతో రైతుభరోసా కేంద్రాలలోని సిబ్బంది వద్దకు చేర్చి రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని కోరారు.

ప్రధానోపాధ్యాయులుగా రవీంద్ర ప్రసాద్



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులుగా రవీంద్ర ప్రసాద్ పదవీబాధ్యతలు చేపట్టారు. బుధవారం మండలంలోని కొదలమడుగు ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రవీంద్ర ప్రసాద్ బాధ్యత చేపట్టారు. ఇక్కడ గతంలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు పదవీవిరమణ చెందడంతో బుధవారం బాధ్యతలు చేపట్టారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచండి: పీడీ



ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: మండలంలో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని బుధవారం మండల పరిధిలోని జంగాలపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా పీడీ ఎన్.రాజ శేఖర్ పరిశీలించారు. మండలంలోని జంగాలపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను తనిఖీ చేసి అక్కడ ఉన్న కూలీలతో చర్చించారు. అదేవిధంగా మాధవరం గ్రామపంచాయతీలో ఫిష్ పాండ్ పనిని తనిఖీ చేశారు. మండలంలోని అన్ని పంచాయతీల్లోని ప్రతి గ్రామంలో కూడా కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, మండలంలో అమృత్ సరోవర్, మినీ అమృత్ సరోవర్ పనులు, రైతుల పొలాల్లో ఫారం పాండు, రోడ్డు ఇరువైపులా చెట్ల పెంపకం, ప్రభుత్వ ఆఫీసు ఆవరణంలో స్కూలు, కాలేజీ ఆవరణంలో మొక్కలు నాటించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకం, పూల సాగులో రోజా, మల్లెపూల సాగు పనులు గుర్తించి రైతులకు పనులు కల్పించాలని, మండలంలో పనులను వేగవంతం చేయాలని తెలియజేశారు. ఏపిడి సుబ్రహ్మణ్యం, అదనపు ప్రోగ్రాం అధికారి బాల, సాంకేతిక సహాయకులు మధు, దేవరాజు నాయుడు, స్థానిక క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలు శ్రేయస్కరం

ప్రజాశక్తి- విజయపురం

పుట్టిన గంట నుంచి తల్లిపాలే బిడ్డకు ఇవ్వాలని అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మి తెలిపారు. బుధవారం కేశవపురం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. ప్రతిఒక్కరు తమ పిల్లలకు తల్లిపాలే ఇవ్వాలని తల్లిపాలు వ్యాధినిరోధక శక్తిఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సరస, ఎమ్మెల్యే హెచ్‌పి చందన, ఉపాధ్యాయులు మణి, వర్కర్ మల్లి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తల్లిపాలవారోత్సవాలు

సోమల: ఈనెల 1 నుంచి7వ తేదీ వరకు జరిగిన తల్లిపాల వారోత్సవాలు బుధవారంతో ముగిసాయి. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల ఆవశ్యకత గురించి గోడపత్రికల ద్వారా సమావేశాల ద్వారా తల్లులకు తెలియజేశారు. సూపర్వైజర్ హరిత ఆధ్వర్యంలో ముగింపు వారోత్సవాలను కమ్మపల్లి, సోమల, కందూరు, టీఎం గొల్లపల్లి, గల్లా వారి పల్లి అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని బైరెడ్డిపల్లి ప్రాజెక్ట్ లక్కనపల్లి సెక్టార్ బెలుపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లతా బాలితంలు, గర్భిణుకలు తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రమాదేవి, ఏఎన్ఎం వినాయకమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, సిహెచ్ఓ అనురాధ, ఏఎన్ఎం సరస్వతి, హెల్త్ సూపర్వైజర్ పుష్పలత పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్యపనులు



ప్రజాశక్తి- విజయపురం: స్థానిక మండలంలోని శ్రీహరిపురం, ఆలపాకం, కె.వి.పురం గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి పంచాయతీ కార్యదర్శులు వీధివీధిని క్షుణ్ణంగా పరిశీలించి పారిశుధ్య పనులు చేపడుతున్నారు. మురికి కాలువల పూడికతీత పనులు చేపట్టి బ్లీచింగ్ చల్లారు. వర్షపు నీటిని తొలగించి ఆయిల్ బాల్స్ వేశారు. అలాగే మంచినీటి కొళాయి చుట్టూ ఉన్న మురుగును తొలగించారు, ఓవర్ ట్యాంకు సమీపంలో జెసిబి ద్వారా పిచ్చి మొక్కలను తొలగించారు. మరమ్మతుకు గురైన చేతిపంపులను సరిచేసి తాగునీటిని వృథాను అరికట్టారు. గ్రామ సమీపంలో ఉన్న పేడదెబ్బలను తొలగించి గ్రామానికి దూరంగా తరలించడంతోపాటు రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలను ముళ్ళ కంపలను తొలగించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఇంటిలో వాడే నీటిని వీధుల్లో వదలకుండా మురికి కాలువ ద్వారా వదలాలని లేదంటే ఇంకిట గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పొడి చెత్త, తడి చెత్తను వేరుచేసి గ్రీన్ అంబాసిడర్ ద్వారా వెహికల్ లో వేయాలని తెలిపారు.

ఆవులపల్లి పంచాయతీలో..

సోమల: మండలంలో ఆవులపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి మణికుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టారు. మిలాదిన్ ద్రావణాన్ని పిచికారి చేశారు. తాగునీటిని సరఫరా చేసే ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేశారు.

విద్యాసంస్థల్లో.. ఎన్నికల వేడి

నేడు యాజమాన్య కమిటీల నియామకం
జిల్లాలో 2,469 పాఠశాలల్లో నిర్వహణ

ప్రజాశక్తి- పూతలపట్టు

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం కొలువుతీరి 60 రోజులు అవుతుంది. ఎన్నికల హడావిడి నుంచి అధికారులు నేతలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారు. ఆయా కార్యాలయాలకు అధికారుల బదిలీలు, నియామకాలు చేపట్టారు. ఇంతలోనే ప్రభుత్వ పాఠశాలల్లో యాజమాన్య కమిటీల నియామకాలు వచ్చేసాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాత కమిటీల కాల పరిమితి ముగిసింది. దీంతో రెండేళ్ల కాలపరిమితితో మళ్లీ కొత్త కమిటీల నియామకం చేపట్టనున్నారు. ఇందుకు వారం రోజులుగా విద్యాశాఖ అధికారులు కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై సమాచారం అందించారు. గత వైసిపి పాలనలో ఈఎన్నికలు రాజకీయ ప్రేరణతో ఏకపక్షంగా సాగాయి. 90శాతం ఎక్కడ పోటీలు పడిన దాఖలాలు లేవు. ఈసారి అలాంటి పరిస్థితులు లేకుండా పాఠశాలల అభివద్ధి.. విద్యార్థుల సంక్షేమానికి సేవ భావంతో కషి చేసే వారికి ప్రాధాన్యం ఇచ్చేలా అధికారులు మార్గదర్శకాలు



రూపొందించారు.

తల్లిదండ్రులే ఓటర్లు..

యాజమాన్య కమిటీల ఎన్నికల్లో ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులే ఓటర్లుగా ఉంటారు. వారికే అధికారులు ఓటు హక్కు కల్పిస్తారు. వీరికి సంబంధించి జాబితాలను ఆయా పాఠశాలల నుంచి జిల్లా కేంద్రంలోని విద్యా కార్యాలయానికి చేరవేస్తారు. జాబితాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా పాఠశాలల ఉపాధ్యాయులకు తెలియజేయాల్సి ఉంటుంది. నేడు ఎన్నికలు నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికైన సభ్యుల నుంచి చైర్మన్, వైస్ చైర్మన్‌లను తిరిగి ఎన్నుకోవడం జరుగుతుంది. ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు చదివే పిల్లల తల్లిదండ్రులే ఈ ఎన్నికల్లో పాల్గొనాల్సి ఉంటుంది. ఒక్కో తరగతి నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నుకునే అవకాశం ఉంటుంది. కమిటీలో మహిళలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రధానోపాధ్యాయులు వ్యవహరిస్తారు.

ఎన్నికల నిర్వహణపై అధికారుల దృష్టి

పాఠశాలల యాజమాన్య కమిటీల ఎన్నికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా విద్య, రెవెన్యూ, పోలీస్‌శాఖల అధికారులు సమస్యాత్మకంగా ఉన్న పాఠశాలల వివరాలను గుర్తించారు. చాలా వరకు ఏకగ్రీవమయ్యే అవకాశం ఉన్నట్టువిద్యాశాఖ అధికారులు అంటున్నారు.

పారదర్శకంగా ఎన్నికలు...



ఈసారి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. 1908 ప్రాథమిక, 206 ప్రాథమికోన్నత, 355 ఉన్నత ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి అన్ని కట్టుదిట్టమైన చర్యలు ఇప్పటికే తీసుకోవడం జరిగింది.

- దేవరాజులు జిల్లా విద్యాశాఖ అధికారి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇన్చార్జి మలేరియా అధికారి అనిల్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లా ఇంచార్జ్ మలేరియా అధికారి డాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా సబ్‌యూనిట్ అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. జూన్ నుంచి డిసెంబర్ నెల వరకు సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీపై ప్రత్యేక జాగ్రత్తలు, దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా తీసుకోవాలని డాక్టర్ అనిల్ తెలిపారు. ప్రతి గ్రామంలో లార్వాల పెరుగుదలను నిలుపుదలచేసి, దోమలు పెరుగుదలను నివారించాలని తెలిపారు. ప్రతి డెంగీ కేసును రక్త పరీక్ష ద్వారా నిర్ధారణ చేసి పాజిటివ్ వస్తే 14 రోజుల చికిత్సతో పూర్తిగా నయమవుతుందని, ఇది ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స చేస్తారని తెలిపారు. అలాగే మలేరియా జ్వరం వచ్చిన చుట్టుపక్కల 50 ఇండ్లలో సర్వే చేసి లార్వా క్రిమినాశిలను స్ప్రే చేస్తారని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించటం, దోమతెరలు వాడటం, కిటికీలకు మెట్లు కొట్టుకోవడం లాంటివి ప్రజలకు చెప్పి అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే అన్ని హాస్టల్స్, స్కూల్స్‌లో క్రిమినాశలను స్ప్రేచేసి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్ని అంతటిని సబ్ యూనిట్ అధికారులు పర్యవేక్షించి తగు రిపోర్టులు జిల్లాకు పంపాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంఒ శ్రీనివాసరెడ్డి, జిల్లాలోని సబ్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

సీఐపై ఎస్పీ, డీఎస్పీలకు ఫిర్యాదు



ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు సీఐ చంద్రశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం జిల్లా ఎస్పీ మణికంఠ చందోటు, పలమనేరు డీఎస్పీలకు ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలపై సీఐ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఇందుకు మూడు రోజుల క్రితం జరిగిన సంఘటన ఉదాహరణ అంటూ వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో జరుగుతున్న అక్రమాలను సీఐ దష్టికి తీసుకువచ్చిన ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. పంప్‌హౌస్ వద్ద ఇసుకను తోడేస్తున్న అక్రమార్కులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టించినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోగా తెలుగుదేశం పార్టీ నేతలపైనే దౌర్జన్యంగా ప్రవర్తించారని వివరించారు. మొదటగా చిత్తూరులోని జిల్లా ఎస్పీ మణికంఠను కలసి ఫిర్యాదు చేయగా ఆయన స్థానిక డిఎస్పికి కేసును రెఫర్ చేశారని, దీంతో బుధవారం డిఎస్పి విష్ణు రఘువీర్‌ను కలసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండలాధ్యక్షులు నాగరాజురెడ్డి, పెద్దబ్బ, నాగరాజు, ఖాజాపీర్, చిన్నీ, సుబ్బు, లోకేష్ ఆచారి, అస్లాం ఉన్నారు.

'భూమి కాజేయాలని చూస్తున్నారు'



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తాతల కాలం నుంచి అనుభవంలో ఉన్న సెటిల్మెంట్ భూమిని అక్రమంగా కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని, రక్షణ కల్పించాలని కోరుతూ ఎస్ఆర్ పురం మండలం జిఎంఆర్ పురం పంచాయతీ వడ్డీకండ్రిగకు చెందిన కష్ణయ్య బుధవారం మీడియాను ఆశ్రయించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కష్ణయ్య మాట్లాడుతూ తనకు సర్వేనెంబర్ 108/2/107లో 6.72 సెంట్లు వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమిని కాజేసేందుకు అదే గ్రామానికి చెందిన జగన్నాథం, వరదయ్య, రెడ్డప్ప, నరసింహులు, కష్ణయ్య, భాస్కర్, శంకరయ్య, లోకేష్ తనపై దాడులకు పాల్పడుతున్నట్లు వాపోయారు. ఈనెల 3వ తేదీ తన కుటుంబంపై దాడి చేసి కుటుంబ సభ్యులతో పాటు తనను తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. స్థానికంగా పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్, ఎస్పీ న్యాయం చేయాలని కోరారు. తనకు ప్రాణహాని ఉందని పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.

చెరువు కట్టల మరమ్మతులకు

నివేదికలు సిద్ధం చేయండి

డ్వామా పీడీ రాజశేఖర్



ప్రజాశక్తి- పూతలపట్టు: వర్షాలు విస్తారంగా పడుతున్న నేపథ్యంలో చెరువుల్లోకి నీరు చేరే అవకాశాలు ఉన్నాయని, అందుచేత బలహీనంగా ఉన్న చెరువు కట్టలను గుర్తించి వాటి మరమ్మతులకు తక్షణం నివేదికలు సిద్ధం చేయాలని పిడి రాజశేఖర్ అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టను ఆయన పరిశీలించారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ఆదేశాల మేరకు వెంటనే కట్ట మరమ్మతులకు సిద్ధం కావాలని అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన నివేదికను గురువారం సాయంత్రంలోపు తమకు అందేలా చూడాలన్నారు. ఆయన వెంట టిడిపి మండల కన్వీనర్ దొరబాబు, ఏపీవో సౌభాగ్యవతి, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

నేడు 'డయల్ యువర్ ఎమ్మెల్యే'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నియోజకవర్గ పరిధిలో 8వ తేదీ గురువారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమం జరుగుతుందని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలు ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య ఫోన్ నెంబర్ 98499 07885కు ఫోన్ చేసి తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దష్టికి తీసుకురావచ్చని చెప్పారు. ఈ ర్యక్రమానికి చిత్తూరు నగరపాలకతో పాటు చిత్తూరు రూరల్, అర్బన్, గుడిపాల మండలాల అధికారులు హాజరు కావాలన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో అందిన ఫిర్యాదుల స్థితికి సంబంధించి నివేదిక సమర్పించాలన్నారు.

డిగ్రీ కళాశాలలో

జాతీయ చేనేత దినోత్సవం

ప్రజాశక్తి- కుప్పంటౌన్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింకా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ నూలుపోగుతో నాగరికతను, నడకలను నేర్పిన వత్తి చేనేత వత్తి అని, మనందరమూ వారంలో రెండు రోజులు చేనేత దుస్తులు ధరించి వారికి చేయూత ఇవ్వాలని కోరారు. ప్రజలకు వస్త్రాన్ని ప్రసాదించే చేనేత వత్తి కళాకారులకు మనతో పాటు ప్రభుత్వాలు కూడా మంచి తోడ్పాటు అందివ్వాలని, చేనేత వత్తి కళాకారులను ఆదుకోవాలని వైస్ ప్రిన్సిపాల్ నారాయణ మూర్తి తెలిపారు. అధ్యాపకులు డాక్టర్ చిరంజీవి, ప్రదీప్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండ

కార్మికులకు బీమా సౌకర్యంపై చర్చ : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చేనేత కార్మికులు తయారు చేసే నాణ్యమైన ఉత్పత్తులపై వినియోగదారులకు అవగాహన పెంచి మార్కెటింగ్ పెంచడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో 10వ జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం ఉంటుందని, వారికి అవసరమైన యంత్రాలు, షెడ్ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేయడానికి కషి చేస్తామన్నారు. చేనేత కార్మికులలో చాలా వరకు నిరుపేదలు ఉంటారని, వీరి ఆరోగ్య భద్రత, వత్తిపరంగా ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకొనేలా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత ఉత్పత్తులకు ఇతర రాష్ట్రాలలో, నగరాలలో డిమాండ్ ఉంటుందని, దీనిని దష్టిలో ఉంచుకుని మార్కెటింగ్ కల్పించేలా ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. జిల్లా సచివాలయం, సబ్ రిజిస్టర్, ప్రభుత్వ ఆసుపత్రులు, జెడ్‌పి కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద స్టాల్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్మికులకు అవసరమైన బ్యాంకు లోన్లు, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై రానున్న సమావేశాలలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. జాతీయ చేనేత దినోత్సవంను పురస్కరించుకొని పదిమంది నేతన్నలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ డెవలప్మెంట్ అధికారి వేంకటేశ్వరులు, నేతన్నలు పండరీనాథ్, కుప్పయ్య, వాసు, కష్ణయ్య, నీలకంఠం, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కుప్పం ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా



ప్రజాశక్తి- కుప్పంటౌన్: కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బి.టెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల వైస్‌చైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో విశ్వవిద్యాలయానికి తగిన విధంగా అన్ని వసతులు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ విద్యాసంవత్సరంతోనే కళాశాల అటానమస్ హోదాతో శిక్షణను ప్రారంభిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేయడానికి కుప్పం ఇంజనీరింగ్ కళాశాలను ఎన్నుకోవడం సంతోషదాయకమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో, నైపుణ్యాలను మెరుగుపర్చుకొన్నపుడే జీవితంలో ఎదగలరని తెలిపారు. అనంతరం స్టేట్ హెడ్ దినకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కనీసం వారు చేయాల్సిన పనిని కూడా చెయ్యరని, లక్ష్యం గురించి ఆలోచించేవారు అవరోధాల దాటుకుంటూ లక్ష్య సాధనకు అనువైన మార్గంవైపు పయనించాలని అప్పుడే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి మాధవన్, పిఆర్ఓ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖపై

విజిలెన్స్ అధికారుల మెరుపు దాడి

92 కేసులు నమోదు

రూ.2,81,000లు అపరాధ రుసుము వసూలు

ప్రజాశక్తి- సోమల

సోమల మండలంలోని పలు పంచాయతీల పరిధిలో తిరుపతికి చెందిన విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు ఏకకాలంలో దాడులు చేసి 92 కేసులు నమోదు చేసి రెండు లక్షల 81 వేల రూపాయల అపరాధ రుసుము వసూలు చేసినట్టు తెలిపారు. సోమల, కందూరు, కామిరెడ్డి వారిపల్లి, వల్లిగట్ల, నెల్లిమంద, ఇరికిపెంట, దిడ్డివారిపల్లి గ్రామాలలో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వినియోగదారుల ఇండ్ల వద్దకు దుకాణాల వద్దకు వెళ్లి పరిశీలించి వారి వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేసినట్టు తిరుపతి విజిలెన్స్ ఈఈ పుల్లా బాలాజీ తెలిపారు. అక్రమ విద్యుత్ చౌర్యం నేరమని అలాంటి వారిని గుర్తిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈలు పూర్ణచంద్ర కుమార్, నరసింహమూర్తి, మాధవరావు, నరేంద్ర, ఏఈలు హరినాథ్, కష్ణయ్య, రాజా, చలపతి, శ్రీనివాసరావు, మహేందర్ రెడ్డి, ట్రాన్స్కో సిబ్బంది పాల్గొన్నారు.



సోమల సబ్‌స్టేషన్ వద్ద వివరాలు తెలుపుతున్న విజిలెన్స్ అధికారులు



కలెక్టర్‌ను కలిసిన టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు వెంపటి మాధవులునాయుడు

కలెక్టర్‌ను కలిసిన వెంపటి మాధవులు నాయుడు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్లను, వెంకటగిరి ఎమ్మెల్యే కురుకుండ్ల రామకృష్ణను పిచ్చాటూరు మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు, అండమాన్ నికోబార్ దీవుల టిడిపి ఇన్‌ఛార్జి వెంపటి మాధవులు నాయుడు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో సమస్యల పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు. కృష్ణ జలాలను తిరుపతి జిల్లాలోని బాలాజీ రిజర్వాయర్, వేణుగోపాల సాగర్ రిజర్వాయర్లకు తీసుకొస్తూ పిచ్చాటూర్ లోని ఆరణియార్ రిజర్వాయర్‌కు అనుసంధానం చేయాలని కోరారు. దీంతో జిల్లా వాసులకు తాగు, సాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని వివరించారు. తూర్పు మండలాలకు అనుకూలంగా ఉన్న పిచ్చాటూరును ఆర్డీవో కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదించాలని కోరారు.

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపండి

- శ్మశాన స్థలాల కేటాయింపులో ప్రాధాన్యతివ్వాలి
- ఎస్ఎస్‌బిపేటలో 200 ఎకరాల భూములు పేదలకు పంచాలి
- సమీక్షా సమావేశంలో తహశీల్దారులకు ఎమ్మెల్యే ఆదేశం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ పోలీసు అధికారులు ఉక్కుపాదం మోపాలని, శ్మశాన స్థలాల కేటా యింపులో ప్రాధాన్యత ఇవ్వాలని, ఎస్ఎస్‌బి పేటలో వున్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తహశీల్దారులను ఆదేశించారు. నాగలాపురం మార్కెట్ యార్డు కార్యాలయంలో ఏడు మండలాల తహశీల్దార్లు, సత్యవేడు సీఐతో బుధవారం ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కడూరు వద్ద ఇసుక స్టాక్ పాయింట్ పెట్టి తమిళనాడుకు ఇసుకను ఆక్రమంగా తరలిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయాలకు, బడులకు, ఇళ్లకు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులకు ఇసుక, మట్టి, గ్రావెల్ తీసు కెళ్లడానికి అనుమతించాలని, ఇతర వ్యాపారాలకు అయితే నిబంధనలు తప్పక పాటించాలన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా శ్మశాన స్థలం లేని దళితవాడలకు, ఇతర శ్మశానాలకు వెంటనే స్థలం కేటాయించాలని, స్థలం లేకుంటే 50 సెంట్లు ల్యాండ్ అక్వీజిషన్ చేసి ఇవ్వాలని ప్రభుత్వ నిబంధనలలో వుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దాసుకుప్పం బైపాస్ రోడ్డు మంజూరు కావడంతో సత్యవేడు, నాగలాపురం తహశీల్దార్లు, ఆర్‌అండ్‌బి అధికారులు సమన్వయంతో పనిచేసి భూ సేకరణ పనులు త్వరిత గతిన పూర్తి చేసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. తహశీల్దార్లు తరచూ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసి గాడిలో పెట్టాలని, అధ్వానంగా ఉన్న రోడ్లు, వంతెనలు బాగు చేయడానికి ఆ శాఖల అధికారులతో సమీక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం, వ్యవసాయ గొడౌన్, అంబేద్కర్ భవన్ పనులకు ల్యాండ్ క్లియరెన్స్ ఇవ్వాలని సత్యవేడు తహశీల్దారుకు సూచించారు. తెలుగు గంగ కాలువపై ఎలాంటి ఆక్రమణను అనుమతించ వద్దని, కడూరులో కల్కి నిర్వాహకులు పేదల భూములు ఆక్రమిం చారని ఫిర్యాదు అందిందని, పరిశీలించి పేదలకు న్యాయం చేయాలన్నారు. మండల మెజిస్ట్రేట్‌లుగా ఉన్న తహశీల్దార్లు తమ పరిధిలో రోడ్లు, తాగునీరు, విద్యుత్, వైద్యం వంటి మౌలిక వసతులపై సమీక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎస్‌బి పేటలో ఆరు లైన్ల రోడ్డు ను ఆనుకుని 200 ఎకరాలు ప్రభుత్వ భూమి వుందని, ఆ భూములను ఎస్ఎస్‌బి పేట దళితవాడలోని ఇల్లు లేని 400 మంది పేదలకు పట్టాలు ఇవ్వాలని అప్పటి జేసీ బాలాజీ సైతం ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు 3 సెంట్లు ఇంటి పట్టాలు ఇవ్వాలనే ఆలోచనలో వుందని నియోజవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి పట్టాలు సిద్ధం చేయాలన్నారు. కారూరు వద్ద ఆరు లైన్ల రోడ్డు దాటేందుకు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

అండర్ పాస్ కోసం స్థానిక ప్రజల విజ్ఞప్తిని పరిశీలించి పరిష్కరించాలన్నారు. అరణియార్ కట్ట కింద ఆక్రమణలను తొలగించి ఉద్యానవనం ఏర్పాటు చేయాలని పిచ్చాటూరు తహశీల్దారుకు సూచించారు. ఈ సమావేశంలో సత్యవేడు, నాగలాపురం, బిఎన్‌కండ్రిగ, కేవిబిపురం, నారాయణవనం, పిచ్చాటూరు మండలాల తహశీల్దారులు టివి సుబ్రమణ్యం, హనుమాన్ నాయక్, ఐ సుబ్రహ్మణ్యం, దస్తగిరయ్య, జయరాములు, వై రమేష్‌బాబు, వరదయ్య పాలెం డిప్యూటీ తహశీల్దారు శాంతి, సత్యవేడు సీఐ దివాకర్ రెడ్డి, వీఆర్‌వో నాగభూషణం, రెవెన్యూ అధికారులు పా ల్గొన్నారు.



విద్యార్థినులకు పలకలు పంపిణీ చేస్తున్న దాతలు

విద్య, వైద్య రంగాల అభివృద్ధే లక్ష్యం

అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాజుద్దీన్


ప్రజాశక్తి - గూడూరు టౌన్ : విద్య, వైద్య రంగాల అభివృద్ధే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ ఛారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ఆ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ అన్నారు. గూడూరు రెండవ పట్టణంలోని దిగువ వీరారెడ్డిపల్లి జీఎస్ రాయులు మున్సిపల్ హైస్కూల్ ఉర్దూ స్కూల్‌లో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు 50 మంది పిల్లలకు బుధవారం పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ నిరుపేదలకు విద్య, వైద్యం అంతరాయం లేకుండా నాణ్యతతో లభించే ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. తమ ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటినుండి పేద విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడుతున్నామన్నారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేయడం, రక్తదానం, తదితర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయులు షేక్ బషీరున్నీసా బేగం, ట్రస్ట్ సభ్యులు దగ్గోలు సురేంద్రబాబు, షేక్ ఆరీఫ్, షేక్ షఫీ పాల్గొన్నారు.

తహశీల్దారుల బాధ్యతల స్వీకరణ



పరమేశ్వరస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: యర్రావారి పాలెం మండలం నూతన తహశీల్దారుగా పరమేశ్వర స్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మండల తహశీల్దారుగా ఉన్న బాలకిషన్ బదిలీపై వెళ్లడంతో అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలో తహశీల్దారుగా విధులు నిర్వహించిన పరమేశ్వరస్వామి యర్రావారిపాలెం మండలానికి నూతన తహశీల్దారుగా బదిలీపై రావడంతో మండల టిడిపి నాయకులు అన్నాసముద్రం మధు, విశ్వనాథరెడ్డి, వెంకటశివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ దేవి తహశీల్దారుకు పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువతో సన్మానించి స్వాగతం పలికారు.



బాధ్యతలు స్వీకరించిన కెవిబిపురం తహశీల్దారు దస్తగిరయ్య

తిరుపతి డెస్క్: కెవిబిపురం మండల తహశీల్దారుగా దస్తగిరయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మదనపల్లిలో తహశీల్దారు గా పనిచేస్తూ బదిలీలపై కెవిబి పురం మండలానికి వచ్చానని తెలిపారు. అనంతరం వీఆర్‌ఓలతో సమావేశం నిర్వహించి తమ తమ పంచాయతీల్లో సమస్యలు లేకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత విఆర్‌ఓలపై వుందన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు మునిరత్నం, ఆర్‌ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, నూతన తహశీల్దా రు దస్తగిరయ్య ను ఘనంగా సన్మానించారు.



బాధ్యతలు చేపడుతున్న డివిసత్రం తహశీల్దారు శైలజాకుమారి

దొరవారి సత్రం:దొర వారిసత్రం మండల తహశీల్దారు గా శైలకుమారి గురువారం కార్యాలయంలో బాధ్యత లు చేపట్టారు. ఆమె నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో పలు హోదాల్లో పనిచేసి నేడు దొరవారి సత్రం మండలం మహిళా తహశీల్దారుగా బాధ్యత లు చేపట్టిన అధికా రికి కార్యా లయ సిబ్బంది స్వాగతం పలికారు. డిప్యూటీ తహశీల్దారు గోపీనాథ్ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోదుగుల ప్రవీణ్ రాయ్, మండల సర్వేయర్ రామారావు శాలువా, పుష్పగుచ్ఛం అందించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ, మురళి, భార్గవ్, జ్ఞానేంద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నాగలాపురం తహశీల్దారు హనుమాన్‌నాయక్

తిరుపతి డెస్క్: నాగలాపురం మండల నూతన తహశీల్దారుగా ఎం.హనుమాన్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువ కప్పి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగభూషణం, మహేష్, చంద్ర శేఖర్, సుధా, రెవెన్యూ సిబ్బందులు పాల్గొన్నారు.



ఏర్పేడు తహశీల్దారు భార్గవి

తిరుపతి డెస్క్ : ఏర్పేడు మండల తహశీల్దారు గా భార్గవి బుధవారం బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డు తూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు నైనారు పొన్నారావు, నిరంజన్, బాలాజీ, రమణ, తహశీల్దారును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



చిన్నగొట్టిగల్లు తహశీల్దారు జనార్ధన్‌రాజు

చిన్నగొట్టిగల్లు: కె జనార్దన్ రాజు చిన్నగొట్టిగల్లు తహశీల్దారుగా బుధవారం బాధ్యత లు చేపట్టారు. ఎన్నిక ల్లో భాగంగా తహశీల్దా రుగా వచ్చిన నాగరా జు ఇటీవల బదిలీ కావడంతో డిటి అన్వర్ బాషాకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. జనార్దన్ రాజు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పార్టీల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.

ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలి

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఈ నెల 9,10వ తేదీల్లో తిరుపతిలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్ పిలుపు నిచ్చారు. స్థానిక ఎస్ఆర్ఎస్ డిగ్రీ కాలేజీలో పుత్తూరు ఎస్ఎఫ్ఐ నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా ప్లినరీ సమావేశాలు ఈ నెల 9,10వ తేదీల్లో తిరుపతిలో నిర్వహించనున్నారని ఈ సమావేశాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్న కుమార్ వస్తున్నారని ఈ సమావేశలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తారని తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన విద్య వ్యతిరేక జీవో 77ని ఈ ప్రభుత్వం రద్దు చేసి అర్హులైన విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్సుమెంటు ఇవ్వాలని కోరారు. పుత్తూరు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ 28 మందితో ఎన్నుకున్నారని కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఉషారాణి, ఉమేష్ చంద్ర ఎన్నికయ్యారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

బాలికల హాస్టలు తనిఖీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు బాలికల హాస్టల్‌ని తహాశీల్దారు వై రమేష్ బాబు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద పిల్లల కోసం చదువుతో పాటు హాస్టల్ వసతులు కల్పించడంలో ముందుందని హాస్టల్ వార్డెన్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం భోజనం కల్పించాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళలో చదువు అందించి ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. హాస్టలులో వసతులు కల్పించడంలో హాస్టల్ వార్డెన్, సిబ్బంది విఫలమైతే చర్యలు తప్పవని హాస్టల్ ను పరిశుభ్రంగా ఉంచి కాంతివంతమైన లైట్లు ఎక్కువ ఉండేలాగా చూడాన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సుజాత విఆర్ఓ ప్రియాంక సిబ్బంది పాల్గొన్నారు.

తహాశీల్దారు జేజేరావు బాధ్యతల స్వీకరణ



ప్రజాశక్తి -కోట : కోట మండల నూతన తహాశీల్దారుగా జేజే రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పూలమాలలు, బొకేలతో సన్మానించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం చెన్నై బెంగళూరు కోస్టల్ కారిడార్ పనులను వేగవంతం చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో తడ మండల పరిధిలోనే కాకుండా గుంటూరు సబ్ కలెక్టర్ ఆఫీస్,తదితర చోట్ల కూడా విధులు చేపట్టానని తెలిపారు.

గ్రంథాలిపిపై ముగిసిన శిక్షణ శిబిరం

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో రీసెర్చ్ అండ్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంధలిపి శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. గత రెండు వారాలుగా ప్రాచీన ఐదో శతాబ్దానికి సంబంధించిన గ్రంథాలిపి ఉన్న దానిపైన విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులకు ఈ గ్రంథాలిపిపై ప్రశిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విశ్వవిద్యాలయ విసి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ మన భారతీయ భాషలు అనేకమైనవి ఉన్నవి. అందులో ఐదో శతాబ్దానికి చెందినటువంటి ప్రాచీన గ్రంథలిపి ఒకటి, ఈ గ్రంథలిపిపై విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులందరికీ కూడా గత రెండువారాలుగా నేర్పించారు. విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు సంస్కృతంతో పాటు ఇతరులు, ఇతర భాషలపైనా కూడా జ్ఞానాన్ని సంపాదించి తద్వారా ఈ గ్రంథ లిపిలో ఉన్నటువంటి అనేకమైన మాతృక గ్రంథాలను రీసెర్చ్ చేయడానికి ఎంత ఉపయోగపడుతుందని వివరించారు. ఈ గ్రంథ లిపిపై శిక్షణ ఇచ్చి ఆచార్యులు ప్రొఫెసర్ శంకరనారాయణ మాట్లాడుతూ ఈ పది రోజులపాటు విశ్వవిద్యాలయం అధ్యాపకులకు ఈ గ్రంథాలిపిపై చక్కగా శిక్షణ ఇచ్చారని, అధ్యాపకులు అందరూ కూడా ఎంతో చక్కగా పరిశోధన చేసి ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక తరానికి అందించడానికి ఒక వారిధిగా నిలబడుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రశిక్షణ కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ శివరామభట్ట్, సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ.సి.లలితారాణి, అకడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల, ఐక్యూఏస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బలహీనులలకే మత్తు పదార్థాల అలవాటు : ప్రిన్సిపాల్

ప్రజాశక్తి - క్యాంపస్ :

సమాజంలో బలహీనంగా ఉన్న వారే మత్తు పదార్థాలు అలవాటు పడతారని శ్రీ పద్మావతి డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ ఆంటీ టాక్స్ కమిటీ ఆధ్వర్యంలో రాజేశ్వరిమూర్తి సమావేశ మందిరంలో "మద్యపానం మత్తు పదార్థాల నిషేధం" అంశంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి ఇటువంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సిమ్స్ సైక్రియాటిస్ట్ డాక్టర్ దుర్గాంజలి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడటానికి కారణాలు ఏవైనా దాని వలన ఎన్నో నష్టాలు, శరీరంపై సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని వెల్లడించారు. ఇటీవల కాలంలో కొందరు మహిళలు కూడా ఇలాంటి దుర్వ్యసనాల విషయంలో పోటీ పడుతున్నారని చెప్పడానికి ఆవేదన చెందుతున్నానన్నారు. పాస్ కౌన్సిలర్ బాలస్వామి నాయక్ మాట్లాడుతూ ప్రతిరోజు ఎందరో వ్యక్తులు తాగి వాహనాలు నడపడం వల్ల ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తద్వారా కుటుంబాన్ని రోడ్డుపాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అపర్ణాదేవి, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ హేమలత, భద్రమణి, ఉమారాణి, వసుధా, జ్యోతి, విద్యుల్లత, శిరీష, సరిత, జయ శ్రీ, లక్ష్మీ సంధ్యా, విద్యార్థినిలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పెండింగ్ పనులు పూర్తిచేస్తాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులు వెంటనే తెలపాలని త్వరలో పనులు ప్రారంభిస్తామని పలు సమస్యలపై వచ్చే ప్రజలకు సత్వరమే సమస్యలు పరిష్కార మయ్యేలా అధికారులు పనిచేయాలని గూడూరు నియోజక వర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అధికారులను ఆదేశించారు. గూడూరు పట్టణంలోని మెప్మా కార్యాలయంలో పలు శాఖల అధికారు లతో ఎమ్మెల్యే సునీల్ కుమార్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు తమ మండలాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని వీటితో అత్యవసర పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యాల యాలకు వచ్చే ప్రజలకు సత్వరమే పనులు అధికారులు చేయాలని పలుమార్లు తిప్పుకోవద్దని సూచిం చారు. గత అయిదు సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు లేవని అధికారులు ఈ ప్రభుత్వంలో అలా ఉండ వద్దని ఎప్పటికప్పుడు గ్రామాల్లో తిరుగుతూ సమస్యలు గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నాయకులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, సర్వోత్తమ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిషోర్ నాయుడు, నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, బిల్లు చెంచు రామయ్య, లీలావతి, శ్రావణి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు .



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ఆరోగ్య కార్యక్రమాలపై వైద్యాధికారి సమీక్ష

ప్రజాశక్తి -బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణపై అంగన్‌వాడీ కార్యకర్తలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంపై వంద రోజులు అవగాహనపై మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు వివరించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు, యుక్తవయసు బాలికలకు, గర్భవతులకు, బాలింతలకు అందించాల్సిన సేవలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దివాకర్, ఆరోగ్య అధికారి డీఎన్ వెంకటేశులు అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దివాకర్ మాట్లాడుతూ మండలంలో ఎక్కువ బాల్యవివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడానికి తల్లిదండ్రులకు, ఆడపిల్లలకు విద్య, వివాహ వయసు, సామాజిక బాధ్యత గురించి తెలపాలని వివరించారు. మొదటి గర్భానికి రెండవ గర్భానికి కనీసం మూడు సంవత్సరాల వ్యవధి పాటించాలని అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరు నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ ఐరన్ సిరప్‌లు విధిగా తాగించాలని, యుక్తవయసు బాలికలకు ఐరన్ మాత్రలు ఇవ్వాలని, గర్భవతులకు, బాలింతలకు విధిగా ఐరన్ మాత్రలు మింగించాలన్నారు. రక్తహీనత లేకుండా చూడాలని, చిన్న పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునేలా చూడాలన్నారు. సిడిపిఓ దేవ కుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలతో కలిసి ప్రజలలో ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపరువైజరు యమునా, శిల్ప పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఆరోగ్య వైద్యాధికారి

భాకరాపేట ఘాట్‌లో లారీ బోల్తా

డ్రైవర్ మృతి, ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి- రామచంద్రపురం(చంద్రగిరి): తిరుపతి జిల్లా భాకరాపేట ఘాట్‌లో బుధవారం రాత్రి లారీ బోల్తాపడి డ్రైవర్ దుర్మరణం చెందాడు. ఐదుగురు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. పీలేరు- తిరుపతి మార్గంలోని బాకరాపేట సమీపంలోని ఘాటు రోడ్డు ఐదవ మలుపు వద్ద పీలేరు వైపు నుంచి తిరుపతి వైపు లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి లోయలో పడింది. ఈప్రమాదంలో వరదయ్య పాళ్యం మండలం కళత్తూరు గ్రామానికి చెందిన గురవయ్య కుమారుడు చీమల నవీన్ (27) అక్కడి కక్కడే మృతి చెందాడు. మరో ఐదు గురికి గాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం రామయ్య తెలిపారు.

మైగ్రేన్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని ఎన్టీఆర్ నగర్ లో ఉన్న జనతా క్లినిక్ సెంటర్ లో అత్యంత అనుభవం ఉన్న న్యూమరాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర నెల్లూరు కిమ్స్ ఆసుపత్రి నుండి రావడం జరిగింది.ఈ సందర్భంగా బుధవారం స్థానిక జనత క్లినిక్ ఆసుపత్రి నందు నరాల వ్యాధితో బాధపడుతున్న పలువురి సమక్షంలో న్యూరాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర మైగ్రేన్ తలనొప్పి పై అవగాహన సదస్సును స్థానిక డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సదస్సులో న్యూరాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర తలనొప్పి లక్షణాలు,వైద్యం తీసుకోవలసిన హాలో జాగ్రత్తలు, సూచనలు, సలహాలు వివరించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఆహార నియమాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమం లో జనతా క్లినిక్ డాక్టర్ ఎమ్.జగదీష్,డాక్టర్ ఉమేరా, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా మునిరత్నం రాయల్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): టిడిపి జిల్లా సీనియర్ నాయకులు, ఈశ్వర్ ఏజెన్సీస్ అధినేత మునిరత్నం రాయల్ పుట్టినరోజు వేడుకలు బుధవారం చంద్రగిరిలో తన స్నేహితులు ఆత్మీయులు అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరై కేక్ కట్ చేసి మునిరత్నం రాయల్ కు శుభాకాంక్షలు తెలిపారు. మునిరత్నం రాయల్ తన వ్యాపారంలో వచ్చిన లాభంలో కొద్దిపాటి ధనాన్ని సామాజిక సేవకు వెచ్చిస్తూ పేదల కళ్ళలో ఆనందాన్ని చూస్తుంటారు. తాను నమ్ముకున్న వ్యాపారంలో సైతం అధిక లాభాలు ఆర్జించ కుండా నామమాత్రపు లాభంతోనే వస్తువుల క్రయ విక్రయాలు చేస్తుండటం పట్ల ప్రజల్లో ఈయన అంటే గౌరవభావం. టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరించే రాయల్ పై అభిమానంతో ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరై పార్టీ శ్రేణుల మధ్య పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల టిడిపి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఎవి రమణమూర్తి, మొక్కల కుమార్ రాజారెడ్డి, సురేష్ రెడ్డి, బాల స్థానిక టిడిపి కార్యకర్తలు, నాయకులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మునిరత్నం రాయల్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే నాని

జోరు పెంచిన ఓడిఎఫ్ సర్వే

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బి యన్ కండ్రిగ గ్రామపంచాయతీలో ఓడియఫ్ సర్వే ముమ్మరం చేశారు. ఈ సర్వేలో భాగంగా పంచాయతీ కార్యదర్శి ఇందిరా, డిజిటల్ అసిస్టెంట్ పుష్ప బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీలోని ఈ బి సి కాలనీలో ఓడిఎఫ్ సర్వే బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మురికి నీరు వీధిలోకి వదిలిన గృహ యజమాని పొన్నయ్య, పుల్లమ్మ కు పంచాయతీ నోటీసులు జారీ చేశారు. ఇంకోసారి వీధులలో మురికి నీరు వదిలిన ఇంటి చుట్టుపక్క ప్రాంతంలో మురికి నీరు చేర్చి అశుభ్రత పరిచిన వారిపై వెంటనే పంచాయతీ సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

ఢిల్లీలో ఎమ్మెల్యే బొజ్జల

ఫజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కలిసి తిరుపతి విమానాశ్రయన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. స్పందించిన రామ్మోహన్ నాయుడు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి మరిన్ని విదేశీ విమాన సర్వీస్ లను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కేంద్ర గృహ నిర్మాణ, అర్బన్ డెవలప్మెంట్ శాఖా మంత్రి మనోహర్‌లాల్ కట్టర్ కలిసిన బొజ్జల శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ శ్రీకాళహస్తి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ముందుంటుందని హామీ ఇచ్చినట్లు బొజ్జల తెలిపారు.

ఉత్తమ పరిశోధనలు చేయాలి: డాక్టర్ పివి లలిత

ప్రజాశక్తి- రామచంద్రాపురం: విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పరిశోధనలు నిర్వహించాలని ఇండో- జెర్మన్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్, న్యూఢిల్లీ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టరు పివి లలిత అన్నారు. బుధవారం వెంకట్రామాపురం సమీపంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మ కళాశాలలో 'ఫార్మాస్యుటికల్ రీసెర్చ్ ఫండింగ్ బిల్డింగ్ సక్సెస్‌ఫుల్ పార్టనర్షిప్ ది ఇన్నోవేషన్, ఎక్సెలెన్స్ ఇన్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ' అనే అంశం పై ఒక రోజు అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కాలేజ్ ఫార్మసీ అధిపతి డాక్టరు యం పద్మావతమ్మ, తిరుపతి -ఐఐటి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ యం. రవిశంకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా హాజరైన పివి లలిత మాట్లాడుతూ పరిశోధనలు నాణ్యతతో కూడినవి ఉంటే అవి సమాజానికి ఎంతో ఉపయోగపడుతాయని, పరిశోధనలు చేసేందుకు వివిధ సంస్థలు ఫండింగ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డా. పద్మావతమ్మ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రయోగాలు, పరిశోధనలు ఎంతో అవసం మన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ యం. రవిశంకర్ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలతో కొత్త ఔషధాల అభివృద్ధి సులభతరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం సిరంజన్ బాబు మాట్లాడుతూ కృత్రిమ మేధ, డేటా అనలెటిక్స్ వంటి డిజిటల్ టెక్నాలజీలు పరిశోధనలలో కొత్త మార్పులను తీసుకువస్తున్నా యన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన అతిథులను దుశ్శాలువా, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికల అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యం సుమలత, బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





హాస్టల్‌ను పరిశీలిస్తున్న ఎంపిపి ధనలక్ష్మి

బిసి హాస్టల్‌లో మౌలిక వసతుల ఏర్పాటు: ఎంపిపి

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట మండలంలోని గొట్టిప్రోలులో ఉన్న బిసి బాలుర వసతి గృహంలో మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తానని నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె బీసీ హాస్టల్‌ను పరిశీలించారు. బీసీ బాలుర హాస్టల్లో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతుండటంతో తాగునీటి పైపులైన్లు, విద్యుత్ మోటార్ ఏర్పాటుకు మండల పరిషత్ నిధులు మంజూరు చేశామని తెలిపారు. బీసీ హాస్టల్లో తాగునీటి పైపులైన్ మోటార్ ఏర్పాటు పనులు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు. హాస్టల్లో మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఈవినింగ్ స్టడీ నిర్వహించే గది పెచ్చులు ఊడి ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థుల ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి హాస్టల్ లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని ఎంపీపీ తెలిపారు. ఆమె వెంట హాస్టల్ వార్డెన్, గ్రామ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాచేస్తే కఠిన చర్య: ఎస్ఐ

ప్రజాశక్తి -బాలాయపల్లి : అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠినమైన చర్యలతో పాటు కేసు నమోదు చేస్తామని స్థానిక ఎస్ఐ మహబూబ్ సుభాన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నిండలి గ్రామ సమీపం వద్ద ఉన్న కైవల్యా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న సంఘటనను వెళ్లి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ రైతుల అడిగితే వారిపై దురుసుగా ప్రవర్తించడం మంచిది కాదని హెచ్చరించారు . అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు మీ దృష్టికి వస్తే తమకు తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామపెస్ఐ పేర్కొన్నారు.

జయంపు పిఎసిఎస్ సీఈఓ ఆకస్మిక మృతి



శ్రీధర్ రెడ్డి (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - బాలాయపల్లి: మండలం పరిధిలోని జయంపు పిఎసిఎస్ కార్యాలయంలో సుమారు 32 సంవత్సరాలుగా పనిచేస్తున్న అలిమిలి శ్రీధర్ రెడ్డి గత రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ సహకార సంఘం అధ్యక్షుడు, వైసిపి మండలాధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జయంపు పిఎసిఎస్ పరిధిలోని గ్రామాల రైతులకు సొసైటీ ద్వారా ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తూ, రైతులకు సహాయ సహకారా లు అందిస్తూ ఎంతో సేవ చేశాడని అటువంటి మనిషి మృతి చెందాడంటే నమ్మలేకపో తున్నామని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి. తెలియజేస్తున్నామన్నారు. రైతులకు సంక్షేమం కోసం అమూల్య సేవలు చేశారన్నారు.

మురళికి టిడిపి నాయకుల నివాళి

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలోని అనుపల్లి పంచాయతీ నూతగుంటపల్లి గ్రామానికి చెందిన బీగాల మురళి (57) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. బీగాల మురళి చంద్రగిరి గ్రామ పంచాయతీలో మేస్త్రిగా పనిచేసేవారు. విషయం తెలుసుకున్న రామచంద్రాపురం మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఉదయం మృతుని స్వగ్రామం నూతుగుంటపల్లి గ్రామానికి చేరుకొని మురళి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిందు మాధవి, బీగాల అరుణ, ఎద్దుల సుబ్రహ్మణ్యం రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, గజ్జెల మహేష్, బొడ్డు మధుసూదన్ రాయల్, పంతల వెంకటేష్ నాయుడు, దేవరాజు రెడ్డి, బండి రమణారెడ్డి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

టాస్క్ ఫోర్స్ సిబ్బంది మానవత్వం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లర్లను అదుపులోకి తీసుకోవడమే కాదు... ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసులు నిరూపించారు. బుధవారం తిరుపతి కపిల్ తీర్థం నుండి విధుల నిమిత్తం బయలుదేరిన టాస్క్ ఫోర్స్ ఆర్ఎస్ఐ లింగాధర్ బృందం భాకరాపేట కనుమలో ఎర్రవారిపాలెం నుండి తిరుపతికి బయలుదేరిన లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. తమ కళ్ల ఎదుట హాహాకారాలతో ఆర్తనాదాలు పెడుతున్న కూలీలను బోల్తా పడిన లారీ నుండి వెలుపలికి తీసుకువచ్చి గాయాల పాలైన వారిని అంబులెన్స్ కోసం ఎదురు చూడకుండా ఆసుపత్రికి తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతుండగానే లారీలో వచ్చిన వ్యక్తి ఒకరు మృతి చెందారు. సమయానికి ఆసుపత్రికి తీసుకురావడంతో వారి ప్రాణాలు దక్కాయని టాస్క్ ఫోర్స్ సిబ్బంది చూపిన మానవత్వానికి ప్రశంసలు అందుకున్నారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి : డాక్టర్ మల్లికార్జున్



ప్రజాశక్తి - క్యాంపస్: నికోటిన్, కోకైన్, బ్రౌన్ షుగర్ వంటి డ్రగ్స్‌కు యువత దూరంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని మనం నిర్మించుకోవ చ్చునని ఎస్వీ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున్ సూచించారు. ఎస్వీ సంగీత నృత్య కళాశాలలో బుధవారం పొగాకు, డ్రగ్స్ నిర్మూలన అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పొగాకు, గంజాయి, మద్యం వంటి డ్రగ్స్ మన దేశంలో అధికంగా వాడబడుతున్నాయని యవ్వన దశలో ఈ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని వివరించారు. ప్రతి విద్యాసంస్థలో డ్రగ్స్ నిర్మూలన పట్ల అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం ద్వారా యువతలో పరివర్తన తీసుకురావచ్చని అభిప్రాయ పడ్డారు. డాక్టర్ ముకుంద నాయుడు మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసలైన వారిని సాధారణ స్థితికి తీసుకురావడానికి మందులతో పాటు మానసిక వైద్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు డ్రగ్స్ కు బానిసలైన వారిలో పరివర్తన తీసుకురావడానికి డి అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దు బాల మాట్లా డుతూ చిన్న వయస్సు నుంచి సంగీతం నేర్చుకోవడం ద్వారా ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ అలవడుతుందని డ్రగ్స్ కు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. డ్రగ్స్ విషయంలో తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని పిల్లలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారు చెడు మార్గంలోకి వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుసంధానకర్త, వైలన్ విభాగాధిపతి డాక్టర్ కె.వి.కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసలైన వారికి మ్యూజిక్ థెరపీ చేయడం ద్వారా ముందుగా వారి మానసిక స్థితిని అదుపులోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు. మృదంగ విభాగాధిపతి తిరుపతి ఎం. సుధాకర్, వీణ విభాగాధిపతి యాళ్ల శ్రీవాణి, సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ కె. వందన, ఎస్వీ నాదస్వర, డోలు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో యాక్సిస్ బ్యాంక్ శాఖ ప్రారంభం

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్: తిరుపతి జిల్లా వెంకటగిరిలో పాత బస్టాండ్ ఎల్‌కెఆర్ గార్డెన్‌లో యాక్సిస్ బ్యాంక్ నూతనంగా సుధాసోమనీ అధినేత రాజీవ్ బుధవారం ప్రారంభించారు. దేశంలోనే పెద్దదైన బ్యాంకింగ్ ప్రైవేట్ దిగ్గజం యాక్సిస్ బ్యాంక్ వెంకటగిరి లో నూతన శాఖ ను ప్రారంభించి ఒక మెట్రో నగరంలో అవసరమైన అన్నీ రకాల బ్యాంకింగ్ సర్వీసులను వెంకటగిరి ప్రజలకు అందిస్తుంది.దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన యాక్సిస్ బ్యాంక్ "మొబైల్ యాప్ తమ బ్యాంకు అందించిన అత్యంత గొప్ప టెక్నాలజీ అని ఆంధ్రా యాక్సిస్ బ్యాంక్ స్టేట్ హెడ్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఈబ్యాంక్ ప్రజలకు అత్యంత సులువుగా బంగారు ఆభరణాలపై, వ్యవసాయ రుణాలు అందిస్తుందని తిరుపతి యాక్సస్ క్లస్టర్ హెడ్ చింతపల్లి ప్రదీప్, తెలిపారు. సీల్సె హెడ్ వలి మాట్లాడుతూ తను బ్యాంక్ సిద్ధి యాప్ ద్వారా కస్టమర్లు సునాయసంగా గీతాలు, డిపాజిట్లే కాకుండా 21 సర్వీసులు పొందవచ్చని వ్యాఖ్యానించారు. వెంకటగిరి లో వెరీగుడ్ సేవలు అందించి అందరి చేత వెరీగుడ్ అని ప్రశంసలు అందుకుంటుందని బ్యాంక్ గురించి శాఖ అధికారి ఫిరోజ్ బేగ్ చమత్కరించారు. పరిపాలనాధికారి వెంకటేష్ తమ బ్యాంక్ మనస్ఫూర్తిగా ఓపన్ గా ఉంటూ కస్టమర్ల సేవే పరమావధిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది లక్కమనేని కోటేశ్వరరావు, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రసిడెంటు సమయం వేంకటేశ్వర్లు బ్యాంక్ ప్రారంభోత్సవంలో శాఖ ఉద్యోగులు కె. వరప్రసాద్, రమేష్, మనికంఠ పాల్గొన్నారు.

సమిష్టిగా ధర్మరాజుల తిరునాళ్లను దిగ్విజయం చేయాలి

సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఈనెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న ధర్మరాజుల తిరునాళ్లను సమిష్టిగా దిగ్విజయం చేయాలని స్థానిక సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 9న శుక్రవారం సాయంత్రం ఆలయంలో ధ్వజా రోహణం తో తిరునాళ్ల ప్రారంభం అవుతా యన్నారు. శనివారం ద్రౌపది అమ్మవారు ఊరేగింపు, ఆదివారం బకాసుర వధ, భీమసేనుని ఊరేగింపు ఉంటుందన్నారు. సోమవారం ద్రౌపది ఊరేగింపు, మంగళవారం సాయంత్రం ద్రౌపది కళ్యాణం వైభవంగా నిర్వహిస్తామన్నారు. రాత్రి అర్జునుడు, ద్రౌపది అమ్మవారు, శ్రీకృష్ణులు గ్రామోత్సవం నిర్వహి స్తామన్నారు. బుధవారం ద్రౌపది ఊరేగింపు, గురువారం ధర్మరాజు ఉత్సవం, శుక్రవారం ఉదయం అర్జున తపస్సు, రాత్రి అర్జున స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తా మన్నారు. శనివారం సాయంత్రం శ్రీ కృష్ణుని గ్రామోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఆదివారం వేకువజామున దుర్యోధన వధ, 10 గంటలకు అలుగు ఉత్సవం, అగ్నిగుండంకు చితి ముట్టిం చడం, సాయంత్రం అగ్నిగుండం ప్రవేశం ఉంటుందన్నారు. రాత్రి మహిషాసుర మర్ధిని అలంకరణలో ద్రౌపది ఊరేగింపు సోమవారం వసంతోత్సవం ఉంటుందన్నారు. సాయంత్రం శ్రీ కృష్ణుని సమక్షంలో ధర్మరాజు స్వామి వారి పట్టాభిషేకం, ధ్వజావరోహణంతో తిరునాళ్ల ముగుస్తాయని సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి పేర్కొన్నారు.

పిచ్చాటూరు విద్యుత్ ఏఈగా రవిచంద్రబాబు



ప్రజాశక్తి- పిచ్చాటూరు: పిచ్చాటూ రు మండల నూతన విద్యుత్ ఏఈగా రవిచంద్రబాబు బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. తిరుపతి నుండి బదిలీ పై ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వినియోగ దారులు, వ్యవసాయ విద్యుత్ సమస్యలను సత్వరం పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. రానున్నది వర్షాకాలం కావడంతో కోతలు లేని నిరాటంకంగా కరెంటు కొనసాగించడానికి పక్కా ప్రణాళికతో ముందు కెళతానని అందుకు ప్రజల నుంచి సహకారం అందించాల్సిన అవసరం ఉందని కోరారు.

దినేష్ జైన్‌ను అభినందించిన పవన్ కళ్యాణ్



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జనసేన నాలుగోవ విడత సభ్యత్వ నమోదులో తిరుపతికి చెందిన దినేష్ జైన్ ప్రతిభ కనబరిచి వెయ్యి మందిని పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించడంపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినం దిం చారు. ఈ సందర్భంగా దినేష్ జైన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జనసేన పార్టీ సత్తాను చూసి ప్రజలు ఆకర్షితులై సభ్యత్వ నమోదుకు మక్కువ చూపారన్నారు.



మాట్లాడుతున్న నాయకులు శంకర్‌యాదవ్

యాదవుల అభివృద్ధికి కృషి : శంకర్ యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని కష్టించి పని చేస్తానని నూతనంగా అఖిల భారతీయ యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్ అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్నాళ్లుగా యాదవ యువజన మహాసభలో జిల్లా స్థాయిలో తాను చేసిన కృషిని గుర్తించిన రాష్ట్ర కార్యవర్గం తనకు ఈ రాష్ట్రస్థాయి పదవీ బాధ్యతలను అప్పగించిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ ప్రతినిధులు రాజేష్ యాదవ్, సుబ్బు యాదవ్, సునీల్ యాదవ్, హరి యాదవ్ పాల్గొన్నారు.

వైభవంగా మూలస్థాన ఎల్లమ్మ ఆలయ మహా కుంభాభిషేకం

హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ పునః నూతన ఆలయ నిర్మాణ మహోత్సవంలో భాగంగా బుధవారం మహా కుంభాబి షేకం, పునఃనూతన ఆలయ యంత్రశిఖర ప్రతిష్ట సహిత శతచండీ సహిత కలశ కుంభాభిషేకం. శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని, సతీమణి పులివర్తి సుధా రెడ్డిలకు ఆలయ అధికారులు, వేద పండితులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఉదయం 9 గంటలకు స్వస్తితో, యాగశాల ప్రదక్షిణం, భూత బలిహరణ, యాగశాలా ప్రవేశము, గణపతిపూజా, పూణ్యాహవాచనం పంచగవ్య మండపారాధన, మార్జనలు, శతచండీ పారాయణ, అఖండ దీపారాధన, అస్త్రదేవతా మండపారాధన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతు లను వేద పండి తులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదా లు అందిం చారు. మంగళ వాయి ద్యాలు, వేద మంత్రోచ్చా రణలతో భక్త భజనలు, కోలాటాల నడుమ కుంభాభిషేకం మొద టి రోజు అంగరంగ వైభవంగా ముగిసింది. సాయంత్రం 4.30 గంట లకు వివిధ ఆశీర్వచ నాలు, ప్రసాద వినియోగం, కార్యక్రమాలు నిర్వహిం చారు. మహా కుంభాబి షేకం సందర్భంగా విద్యుత్ దీపాలంకరణ, పచ్చని తోరణాలు, పుష్పా లతో విశేషంగా అలంకరిం చారు. ఈ మహా కుంభాభి షేక ఉత్సవాలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సి రామయ్య ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో డాక్టర్ వెంకట సూరి సాయి, తహసిల్దార్ ఏ శివరాం సుబ్బయ్య, టిడిపి నాయకులు వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా,ఆర్ మునిరత్నం రాయల్, హేమాంబంధర్ రావు, రమేష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నాని దంపతులు

మూలస్థాన ఎల్లమ్మ పునః నూతన ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. మాజీ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, బి విజయ్ కుమార్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



2024లో డిఎస్‌సి ఉన్నట్టా..లేనట్టా?


పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

2024లో డిఎస్‌సి ఉన్నట్టా, లేనట్టా అని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. తిరుపతి యుటిఎఫ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లలో టెట్, డిఎస్‌సి నిర్వహించకుండా 117 జీవోతో విద్యారంగాన్ని విధ్వంసం చేసిందన్నారు. నూతన ప్రభుత్వం టెట్ నిర్వహణ కోసం అక్టోబర్ 3 నుంచి 20 వరకూ రోజుకు రెండు సెషన్లలో టెట్ నిర్వహించి, నవంబర్ 2న ఫలితాలు విడుదల చేస్తామని, 3న డిఎస్‌సి నోటిఫికేషన్ ఇస్తామని చెప్పిందన్నారు. ఈ రకంగా చూస్తే ఈ విద్యా సంవత్సరంలో డిఎస్‌సి లేనట్లేనన్న అనుమానం కలుగుతోందన్నారు. విద్యారంగంలో ఏడేళ్లపాటు డిఎస్‌సి లేకపోవడంతో ఉపాధ్యాయులపై తీవ్ర పనిభారం ఉంటుందన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జీవోను రద్దు చేసి విద్యారంగాన్ని గాడిన పెడతామని చెప్పిందన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి విద్యా వాలంటీర్ల నియామకాలకు ఆదేశించారన్నారు. విద్యా మంత్రి నారా లోకేష్ పాఠశాల వ్యవస్థ లో ఏ మార్పులు చేసేది ఉపాధ్యాయ సంఘాలతో, ఎమ్మెల్సీ లతో చర్చిస్తామని చెప్పిన మాట ఏమయ్యిందని ప్రశ్నించారు.

13న శ్రీహరికోటకు పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-సూళ్లూరుపేట



ఆగస్టు 13న రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట షార్ కు ముఖ్య అతిథిగా రానున్నారు. ఇస్రో ఆధ్వర్యాన గత నెల 14 నుంచి ఈ నెల 15 వరకు జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకలు ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, గుంటూరులలో నిర్వహించారు. ఈనెల 13న శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి పవన్‌కల్యాణ్ రానున్నారు.

నేడు ఎంబియులో జాతీయ అంతరిక్ష దినోత్సవం

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి)

జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో గురువారం నుండి రెండు రోజులు ఘనంగా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ కె.సారధి బుధవారం ప్రకటనలో తెలిపారు. జూలై 27న ఎన్ఎఆర్ఎల్, ఐఐఎస్‌టి సహకారంతో ఆ విశ్వవిద్యాలయ విద్యార్థులు అభివద్ధి చేసిన బెలూన్ సాటిలైట్ ను ఛాన్సెలర్ మోహన్ బాబు లాంచ్ చేసిన సంగతి విదితమే. షార్, మోహన్ బాబు విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ఈ కార్యక్రమానికి ఎంబియు ఛాన్సెలర్ డాక్టర్ మోహన్ బాబు అధ్యక్షత వహిస్తారన్నారు. ఛాన్సెలర్ మంచు విష్ణు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, షార్ డైరెక్టర్ రాజరాజన్, ఎన్ ఎ ఆర్ ఎల్ నుండి అనేకమంది శాస్త్రవేత్తలు, ఉపకులపతి నాగరాజ రామారావు, ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుండి దాదాపు 150 మంది ఇంజనీరింగ్, డిగ్రీ, స్కూల్స్ నుండి విద్యార్థులు ఈ కార్యక్రమంలో తమ పేర్లు నమోదు చేసుకుని హాజరై తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించను న్నట్లు ఆయన పేర్కొన్నారు. క్విజ్, వీల్ ఆన్ స్పేస్, సైన్స్ ఎగ్జిబిషన్, మోడల్ శాటిలైట్ నమూనా మొదలైనవి ఈకార్యక్రమంలో ప్రదర్శించబడతాయన్నారు.

ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి

ప్రజాశక్తి - పిచ్చాటూరు

'కూటమి నేతలను సమన్వయ పరచుకుంటూ ప్రత్యేక ప్రణాళికతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం.. గత వైసిపి ప్రభుత్వంలో భూగర్భ ఖనిజాలను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెద్దఎత్తున దోచుకుని, నన్ను బలిపశువును చేశారు.. జరిగిందంతా చంద్రబాబుకు చెప్పాను.. నన్ను నమ్మారు.. నారా లోకేష్ నన్ను అక్కున చేర్చుకున్నారు.. కూటమి టిక్కెట్ ఇచ్చారు.. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అఖండ మెజార్టీతో గెలుపొందాను.. గత వైసిపి ప్రభుత్వంలో పెద్దిరెడ్డి ఆడించినట్లు ఆడాల్సి వచ్చింది.. ఈసారి అలాకాకుండా నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి పెట్టి, నేతలందరినీ కలుపుకుని పోతాను.' అని ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం అన్నారు. 'ప్రజాశక్తి' 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఎల్ఎగా అంచెలంచెలుగా తాను ఎదిగిన తీరును వివరించారు.

ప్రజాశక్తి : నియోజకవర్గానికి ఏం చేయదలచుకున్నారు?

ఆదిమూలం : నారాయణ వనంలో కైలాస కోన, అమ్మవారు దేవాలయము, అవనచమ్మ దేవాలయం, పిచ్చాటూరు మండలం రామగిరి కాలభైరవ, సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయం, నాగలాపురం వేదనారాయణ స్వామి, సురుటుపల్లి దేవాలయాలను పూర్తిస్థాయిలో టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తాను. ఇందుకోసం దేవాదాయ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరకు ప్రత్యేక ప్రణాళికను తీసుకుని వెళతాను.

ప్రజాశక్తి : రాజకీయాల్లోకి ఎలా వచ్చారు?

ఆదిమూలం : ఫారెస్టు డిపార్టుమెంట్‌లో ఉద్యోగం చేస్తున్న నేను రాజకీయాల మీద మక్కువతో ప్రజా సేవ చేయడానికి 1975లో గవర్నమెంట్ ఉద్యోగం వదులుకుని వచ్చాను. పుత్తూరు అంబేద్కర్ సంఘ అధ్యక్షులుగా నా రాజకీయ జీవితం ప్రారంభమయ్యింది. 1952, ఏప్రిల్ 7న నేను పుట్టాను. నారాయణవనం మండలం భీమునిచెరువు నా స్వస్థలం. నా కుమారుడు కోనేటి సుమన్‌కుమార్ జడ్‌పిటిసిగా ఉన్నారు. స్వప్న, శ్రావణి, శోభ కుమార్తెలు. తిరుపతి ఆర్ట్స్ కళాశాలలో బిఎస్‌సి చదివాను. 1981లో భీమిలిచెరువు సర్పంచిగా ప్రారంభమై 2019, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాను. పుత్తూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ, భవన



'ప్రజాశక్తి'తో కోనేటి ఆదిమూలం



చంద్రబాబుతో... (ఫైల్‌ఫొటో)

నిర్మాణం నా హయాంలోనే జరిగింది.

ప్రజాశక్తి : ఎటువంటి ప్రత్యేక ప్రణాళిక చేపడుతున్నారు?

ఆదిమూలం : జులైలో ఏడు మండలాల అధికారులతో, నాయకులతో కలిసి సమావేశం నిర్వహించాను. నాగలాపురం – టిపికోట రోడ్డు నిర్మాణం, పిచ్చాటూరు – శ్రీరామపురం వరకు డబుల్ రోడ్డు, ఊతుకోట నుంచి దాసుకుప్పం రోడ్డు నిర్మాణం ప్రధాన అజెండాగా చర్చించాం.

ప్రజాశక్తి : గ్రామీణ ప్రాంతంలో మౌలిక వసతుల పరిస్థితేంటి?

ఆదిమూలం : సత్య వేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో గ్రామీణ ప్రాంతంలో మౌలిక వసతుల పంచాయతీ రాజ్ అధికారులతో పాటు గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్రతి గ్రామానికి ఎన్ని వందలు సిమెంట్ రోడ్డులు, డ్రైనేజ్ కాలువలు అవసరం ఏర్పడుతుందో అంతమేరకు కొలతలతో పాటు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇదివరకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. అదే అంశాన్ని స్థానికంగా ఉన్న అధికారులకు తెలియజేశాను.



ప్రజాశక్తి : పిచ్చాటూరు అరణియార్ ప్రాజెక్టు పనులు ఎంతవరకు వచ్చాయి?

ఆదిమూలం : అరణియర్ ప్రాజెక్టుకు గత ప్రభుత్వ హయాంలో కోటి 83 లక్షల రూపాయలు తుడా నిధులతో ఇరిగేషన్ స్థలములో బందావన్ గార్డెన్స్, ప్రాజెక్టులో బోటింగ్ ఏర్పాటు చేయుటకు టెండర్ పిలిచి పనులు చేపట్టారు. టెండర్ తీసుకున్న వ్యక్తి సకాలంలో పూర్తి చేయలేదు. నేను రెండవసారి టిడిపిలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కలెక్టర్‌ను ఆహ్వానించి ప్రాజెక్టును సందర్శించాం. అభివృద్ధి పనులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. టెండర్ తీసుకున్న వారితో కలెక్టర్ మాట్లాడి సకాలంలో పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ప్రజాశక్తి : నియోజకవర్గంలో శాంతి భద్రతలపై మీ దష్టి?

ఆదిమూలం : అన్ని మండలాలు సరిహద్దుల్లో ఉన్నాయి. యువకులు విచ్చలవిడిగా మద్యానికి, చెడు మార్గానికి బానిసలై ప్రజలకు ఇబ్బంది కలిగించేలా తయారయ్యారు. తిరుపతి ఎస్‌పిని కలిసి శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరాను. ప్రత్యేక నిఘా ఉంచుతామని చెప్పారు.

ప్రజాశక్తి : ఉచిత ఇసుకపై ఎలాంటి చర్యలు చేపట్టారు?

ఆదిమూలం : ఉచిత ఇసుక విధానము రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ముందు చూపుతో పేదవారి కోసము మధ్యతరగతి కోసం ప్రవేశపెట్టారు. ప్రజలు దళారులను ఆశించకుండా వారికి ఉన్న ఆధార్ కార్డును మీ గ్రామీణ ప్రాంతంలో ఉన్న సచివాలయంలో నమోదు చేసుకుంటే ఆన్లైన్‌లో నగదు రూపంలో చెల్లించి బిల్లులు తీసుకుని ఇసుక రీచ్ లో ఉన్న రెవెన్యూ ,పోలీస్ శాఖ అధికారులతో బిల్లులు ఇప్పించి ఉచితగా ఇసుకను తరలించవచ్చును. ఇందులో పార్టీకి, రాజకీయ నాయకులకు ఎటువంటి సంబంధం ఉండదు.

ప్రజాశక్తి : గత ప్రభుత్వంలో ఇసుక దోపిడీ ఎలా జరిగింది?

ఆదిమూలం : గత ప్రభుత్వంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కనుసన్నల్లో ఇసుక, గ్రావెల్ దోచుకున్నారు. నన్ను దోషిగా చూపించాలని ప్రయత్నించి, చివరకు ఎంఎల్ఎ టికెట్ నిరాకరించారు. ప్రకృతిని దోచుకోవాలని చూస్తే ప్రకృతి దేవుళ్లు చూస్తూ ఊరుకోరు. ప్రస్తుతం మాజీ మంత్రి పెద్దిరెడ్డి తన సొంత గ్రామానికి వెళ్లే పరిస్థితి కూడా లేదు.

ప్రజాశక్తి : నామినేటెడ్ పదవులు ఎలా?

ఆదిమూలం : అధిష్టానం ఆదేశాల మేరకే నామినేటెడ్ పదవులు ఉంటాయి. ఛైర్మన్లు, మార్కెట్ ఛైర్మన్ పదవుల్లో టిడిపి, జనసేన, టిబిజెపి నాయకులను సంప్రదించిన తరువాతే నిర్ణయం తీసుకుంటాను తప్ప సొంత నిర్ణయం అంటూ ఉండదు.

ఎస్వీయూ వాణిజ్య శాస్త్ర విభాగాధిపతిగా జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ కామర్స్ విభాగాధిపతిగా ప్రొఫెసర్. కే. జయచంద్రా రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పరిపాలన భవనం నుంచి ఉత్తర్వులు అందాయి. బుధవారం విభాగాధిపతి చాంబర్లో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య జయచంద్రారెడ్డిని మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపల్ వాణిజ్య విభాగం ఆచార్యులు ఎం.వి. నర్సయ్య, డీన్ ఫాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ప్రొ. పి. మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొ. ఎం. వెంకటేశ్వర్లుకి పూలమాల, శాలువాతో సత్కరించారు. టీచింగ్, నాన్ టీచింగ్, యూనివర్సిటీలోని పలువురు ఆచార్యులు, సిబ్బంది, పరిశోధకులు వాణిజ్య విభాగాధిపతిగా నియమితులైన జయచంద్రారెడ్డికి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

